




# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 30-08-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 305 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఆరోగ్య భారత్ కోసం

# ఫిట్‌నెస్ ముఖ్యం

- ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యం
- ఫిట్‌నెస్.. మన జీవనవిధానం కావాలి
- విజయానికి ఎలివేటర్ ఉండదు.. మెట్లెక్కి చేరుకోవాల్సిందే
- ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన మోదీ



దిల్లీ: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ఉద్యమం చేపట్టింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఆరోగ్య భారత్ కోసం అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు. ఇదే రోజు ఓ గొప్ప క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్‌చంద్ మన దేశంలో పుట్టారు. ఆయన తన ఫిట్‌నెస్‌తో, స్టామినాతో, హాకీ స్టిక్‌తో ప్రపంచాన్ని అబ్బురపరిచారు. ఆయనకు ధన్యవాదాలు. ఫిట్‌నెస్ ఆరోగ్యానికి ఎంతో అవసరం. అది ప్రతి ఒక్కరి జీవనవిధానం కావాలి. జీవితంలో వ్యాయామం, క్రీడలు ఒక భాగం కావాలి. క్రీడల్లో రాణించాలంటే శారీరక దృఢత్వం చాలా ముఖ్యం. అలా ఉంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవు. దీన్ని నేటి

తరువాయి 2లో..

# సమీర్ దేశానికే గర్వకారణం

### విజ్ఞాన శాస్త్రానికి మార్గదర్శకం భారతదేశం

### భారతీయ శాస్త్రజ్ఞులు ఎంతో ప్రతిభ కనబరుస్తున్నారు

### ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు



విశాఖపట్నం: సమీర్ సంస్థ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో భారత దేశానికే గర్వకారణంగా నిలిచిందని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. గంభీరం గ్రామం వద్ద గల ఏఐసిసి పారిశ్రామికవాడలో గల సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అండ్ రీసెర్చ్ సంస్థ (సమీర్)ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మైక్రో ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత సాధించిన ప్రగతికి సమీర్ మూలస్తంభంగా నిలిచిందన్నారు. వేద కాలం నుండి భారతదేశం విజ్ఞాన శాస్త్రంలో మార్గదర్శకంగా ఉందన్నారు. వరాహమిహిరుడు, ఆర్యభట్టు మొదలైన శాస్త్రవేత్తలు ఖగోళ శాస్త్రాన్ని భౌతిక రసాయనిక శాస్త్రాలను అభివృద్ధి పరిచారు అన్నారు. పతంజలి, సుశ్రుతుడు వైద్య రంగంలో నిష్ణాతులు అని తెలిపారు. తరువాత కాలంలో పశ్చిమ దేశాలు అభివృద్ధి సాధించాయని, వర్తమాన కాలంలో భారతీయ శాస్త్రజ్ఞులు ఎంతో

తరువాయి 2లో..



### మట్టి గణపతిని పూజిద్దాం

## పర్యావరణహితంగా సాగుదాం

వార్త 8వ పేజీలో

### ప్రభుత్వ పథకాలు

## ప్రజల ముంగిటకి చేరాలి

వార్త 3వ పేజీలో

### పీటీ ఉషకు..

## సానియాకు తేడా తెలియదా?

వార్త 8వ పేజీలో

### వచ్చే ఏడాది నుంచే

# వైఎస్సార్ చేయూత

- లబ్ధిదారులను గుర్తించండి
- క్రమం తప్పకుడా తనిఖీలు చేయాలి
- అధికారులకు సీఎం జగన్ ఆదేశం



అమరావతి: వైఎస్సార్ చేయూత పథకం కింద 45 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు వచ్చే ఏడాది నుంచి ఏటా రూ.18,750 ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి జగన్ చెప్పారు. సాంఘిక, గిరిజన, మైనార్టీ శాఖలపై గురువారం సమీక్ష నిర్వహించిన ఆయన.. వైఎస్సార్ చేయూత లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో

తరువాయి 2లో..

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో భాగమే

### కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



దిల్లీ: కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం లద్దాఖ్‌ను సందర్శించారు. అక్కడ డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై అల్టిట్యూడ్ రీసెర్చ్ నిర్వహించిన 26వ కిసాన్- జవాన్ విజ్ఞాన్ మేళా(సైన్స్ ప్రదర్శన)ను ఆయన ప్రారంభించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామాల తర్వాత లద్దాఖ్‌ను రక్షణ మంత్రి మొదటి సారిగా గురువారం సందర్శించారు.

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ... ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ భారత్‌ను నాశనం చేయాలని చూస్తున్న పాక్‌తో ఏమి మాట్లాడగలం. పాక్‌తో మంచి సంబంధాలు కొనసాగించాలనే మేము కోరుకుంటున్నాము. మొదట ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు పాక్ తగిన చర్యలు తీసుకుంటే మంచిది. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాభాగమే అని పేర్కొన్నారు.

తరువాయి 2లో..

# ఆర్థిక పరిస్థితులు చూసి ముందుకెళతాం

### సీఆర్‌డీఏ సమీక్ష అనంతరం మంత్రి బొత్స

అమరావతి: రాజధాని పరిధిలో రూ.35వేల కోట్లతో చేస్తున్న పనులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో ఎలాంటి ఒప్పందాలూ లేవని మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఆర్థిక పరిస్థితుల ఆధారంగా నిర్మాణాలపై ముందు కెళతామని ఆయన అన్నారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సుమారు 2 గంటల పాటు సీఆర్‌డీఏపై సీఎం జగన్ నిర్వహించిన సమీక్షలో మంత్రి బొత్స, సీఆర్‌డీఏ అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడారు. భూసమీకరణకు సంబంధించి మొత్తం 64 వేల మంది రైతులు భూములు ఇచ్చారన్నారు. 43 వేల మంది రైతులకు ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగిందని, మిగతా స్థలాల రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉందని తెలిపారు. రైతులకు కౌలు బకాయిలు ఇస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి కౌలు చెల్లింపులు జరపనున్నామని వివరించారు. రాజధాని 5 కోట్ల

తరువాయి 4లో..

### ప్రతీ ఒక్కరిలో ఆరోగ్యం నింపేందుకు

# జాతీయ క్రీడా దినోత్సవం & ఫిట్ ఇండియా

- ఎ యు కన్వెన్షన్ హాలులో ప్రత్యేక కార్యక్రమం
- బీచ్ రోడ్డులో జరిగిన 2 కె వాకథాన్
- హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు
- ఆగస్టు 29 నుండి సెప్టెంబరు 4వ వైఎస్ఆర్ క్రీడాప్రోత్సాహకాలు
- అంతర్జాతీయ విలువలతో కూడిన స్పోర్ట్సు సిటీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు కృషి
- క్రీడలు ఒక్కరికే కాదు అందరికి ఫిట్ నెస్ అండ్ హెల్త్

### రాష్ట్ర పర్యాటక మరియు యువజన సర్వీసుల శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని, క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు పొందిన క్రీడా కారులను ప్రోత్సహిస్తూ నగదు పారితోషకాన్ని అందిస్తున్నదని రాష్ట్ర పర్యాటక మరియు యువజన సర్వీసుల శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం మరియు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా బీచ్ రోడ్డు ఎ యు కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఉదయం బీచ్ రోడ్డులో జరిగిన 2 కె వాకథాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ వాకథాన్ లో రాష్ట్ర క్రీడలు మరియు యువజన

తరువాయి 4లో..






# పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు

## రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్




శ్రీకాకుళం: రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలను అందిస్తుందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం బ్లూ ఎర్త్ హోటల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వల చేసి మంత్రి ప్రారంభించారు. మంత్రి కృష్ణ దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు ముఖ్యమంత్రి ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. రాయితీలు కల్పించి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించాలని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చి ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనలోను, ఇతర విధానాలలో సమస్యలు ఉంటే తెలియజేయాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని మంత్రి అన్నారు.

పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ్ జైన్ మాట్లాడుతూ ఏపిఐఐసిలో వేసిన లే అవుట్ స్థలాలకు పారిశ్రామిక వేత్తలు సింగిల్ విండో విధానంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యుత్ కనెక్షన్, ల్యాండ్ కన్వర్షన్(నాలా) తదితర అంశాలను సింగిల్ విండోలోకి తీసుకువచ్చామని పేర్కొంటూ వాటి దరఖాస్తులను సింగిల్ విండో విధానంలో సమర్పించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ జిల్లాలో 5 వేల ఎకరాల విస్తీర్ణంతో పరిశ్రమలకు ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. భూములను పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో పెట్టుబడులు పెట్టుటకు ముందుకు రావాలని ఆయన కోరారు. మీరు ముందుకు రండి - మేము సహకరిస్తాం అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. భాగస్వామ్య సదస్సులో 16 ఒప్పందాలు జరుగగా 5 సంస్థలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని మిగిలిన సంస్థలు త్వరితగతిన నెలకొల్పాలని కోరారు. సీతంపేట, పాలకొండ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుటకు అనుకూలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సానుకూలంగా ఉందని,పెట్టుబడులు పెట్టుటకు రావాలని పిలుపునిచ్చారు.



పారిశ్రామికల వేత్తల అభిప్రాయాలను తెలియజేయవలసినదిగా కోరినపుడు విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చింతపల్లికి చెందిన శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న పరిశ్రమలకు విద్యుత్ రాయితీలు శాశ్వతంగా కల్పించాలని, ముడి సరుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మెరకముడిదాం మండలం గర్భాంకు చెందిన శ్రీ వెంకటేశ్వర మెటల్స్ సంస్థ ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా సులభంగా అనుమతి పత్రాలు పొందామని తెలిపారు. జ్యూట్, జీడి పరిశ్రమ, గ్రానైట్, రైస్ మిల్లర్లు తదితర పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ ఫెర్రో ఎల్లోయిస్ పరిశ్రమకు రాయితీలు కల్పించాలని, జ్యూట్ పరిశ్రమకు ప్రభుత్వం గుర్తించాలని, లేదంటే 4, 5 సంవత్సరాల తరువాత ఏ.పిలో కనుమరుగు అవుతుందని ఆయన చెప్పారు.

రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ రాజాం ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉందని, భూమి సైతం లభ్యంగా ఉందని అన్నారు.

పలాస శాసన సభ్యులు డా.సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పలాస ప్రాంతంలో 3 వందలకు పైగా జీడిమామిడి పరిశ్రమలు ఉన్నాయని అయినప్పటికి పూర్తి స్థాయిలో ఉపాధి కలగడం లేదన్నారు. పలాసలో 30 ఎకరాల్లో ఎం.ఎస్.ఎం.ఇ పార్కు ప్రారంభించే దశలో ఉందన్నారు. పలాసలో 2 ఎకరాల ఖాళీ స్థలం ఉందని అచ్చట సెజ్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. ఆ స్థలం ప్రక్కనే 250 ఎకరాల స్థలం ఉందని దానిలో కొంత మేర డి పట్టా భూమి ఉందని దానిలోను సెజ్ పెట్టవచ్చని చెప్పారు. పవర్ గ్రిడ్ కూడా అందుబాటులో ఉందని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదని, జాతీయ రహదారి, రైల్వే వ్యవస్థ అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భగా రూపొందించిన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఇపిడిసిఎల్) సి.ఎం.డి నాగలక్ష్మి, సహాయ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, పరిశ్రమల శాఖ జాయింట్ కమీషనర్ రాజేంద్ర రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి సి.హెచ్.కృపావరం, ఇతర జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఫిట్ ఇండియా ర్యాలీ




నర్సీపట్నం : దేశ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చిన ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.

దీనిలో భాగంగా మున్సిపల్ అధి కారులు సిబ్బంది, వాలంటీర్లు నర్సీ పట్నంలో భారీ ర్యాలీ నిర్వహించి అబీద్‌సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఫిట్ ఇండియా కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారన్నారు. దీనిలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతీ రోజు వ్యాయామం, వాకింగ్ వంటి చేసే రోజంతా మానసిక ఉల్లాసంగా ఉంటారన్నారు.

ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ వ్యాయాయం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు వాలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా మాతృభాషా, క్రీడా దినోత్సవాలు




చోడవరం విద్యావనరుల కేంద్రంలో ఎం.ఈవో పి.అచ్చుతరావు చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న కె.జి.బి.వి విద్యార్థిని హేమలత

చోడవరం : మండలంలోని పలు పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి జయంతి సంఎదర్భంగా మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చోడ వరం పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో ఎం.ఈవో పి.అచ్చుతరావు ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పద్యపఠనం, పాటలు, డాన్సు పోటీలు నిర్వ హించి విజేతలకు బహు మతు లను అందచేశారు. మండలం లోని నర్సాపురం కె.జి.బి.విలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరి పారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎస్.పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్ధినిలు ప్రదర్శించిన యోగా, పిరమిడ్ ఆసనాలు అలరించాయి. అలాగే పాఠశాల మైదానంలో స్టీలు గ్లాసులతో రూపొందించిన క్రీడా దినోత్సవం అక్షరాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠ శాలల ఉపాధ్యా యులు టి.రమణమ్మ, ఎం.వి. స్వామి, రీసోర్సు ఉపాధ్యాయులు కె.వి.ఎం. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఎరువుల దుకాణాలపై
# విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంట్ అధికారుల తనిఖీలు



చోడవరం : పట్టణంలోని గవరవరం రోడ్డులో గల మూడు ఎరువుల దుకాణాలలో విజిలెన్సు అండ్ ఎన్ ఫోర్సు మెంట్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

రోజా ట్రేడర్సు, లక్ష్మీదేవి ఫెర్టిలైజర్సు, పసుమర్తి ఆదినారాయణ సన్సు షాపులలో స్టాకుల వివరాలను నమోదు చేసుకున్నారు.

మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రారంభమైన తనిఖీలు సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ తనిఖీలలో విజిలెన్సు సి.ఐ, నారీమణి, ఎస్.ఐ, ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

యలమంచిలి రూరల్ : యలమంచిలి సర్కిల్ పరిధిలో ఎక్కడైనా వినాయక విగ్రహాల ఏర్పాటు చేయాలనుకుంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని యలమంచిలి సిఐ నారాయణ రావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా ఐడల్ ప్రొసెసింగ్ మానిటరింగ్ సిస్టం(ఐఎంపిఎస్) యాప్ ప్రవేశపెట్టారని, పందిళ్లు ఏర్పాటు చేసేవారు ఈ యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. అన్నీ పూర్తి చేశాక వచ్చే క్యూఆర్ కోడ్‌ను పందిళ్ల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం ఎప్పుడు చేస్తారు, ఏ మార్గంలో ఊరేగింపు ఉంటుంది అన్నది వివరించి దానికి అనుమతులు తీసు కోవాలన్నారు. పందిళ్ల వద్ద ప్రమాదాలు జరిగితే దానికి నిర్వాహకులే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మైక్‌లకు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. పెద్ద సౌండ్ పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు పెడతామన్నారు. స్థానికులకు ఇబ్బందులు కలగకూడదన్నారు. అశ్లీల నృత్యాలు, నృత్యాలు వేయించినా కేసులు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం రోజు మద్యం తాగితే చర్యలు తప్పవన్నారు. పందిళ్లను పోలీసులు తరచూ తనిఖీ చేస్తారని చెకప్పారు.ప్రశాంతంగా నవరాత్రి మహోత్సవాలు, నిమజ్జనం చేసుకోవాలన్నారు.

## స్వయంభూ విఘ్నేశ్వరుని, గౌరీశ్వరస్వామి ఆలయాల హుండీ లెక్కింపు



స్వయంభూ గౌరీశ్వర ఆలయంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న శ్రీ హరి సేవకులు

చోడవరం : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ అధికారులు గురువారం లెక్కించారు. మొత్తం 40 రోజులకు గాను 81 వేల 187 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి యస్.వి.వి.సత్యనారాయణ మూర్తి తెలిపారు. దేవాదాయశాఖ ఇనస్పెక్టర్ వి.శ్రీనివాసరాజు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, అర్చకులు చలపతి రావు శ్రీహరి సేవకులు పాల్గొన్నారు. పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో కార్యనిర్వహణాధికారి ఎన్.ఎల్.ఎన్, శాస్త్రి పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కిం చారు. మొత్తం 6 నెలలకు గాను ఒక లక్షా, 67 వేల 203 రూపా యలు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కొడమంచిలి శ్రీనివాస్, విశాఖ పట్నం శ్రీ హరి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఆరోగ్య భారత్ కోసం ఫిట్‌నెస్ ముఖ్యం

యువతరం గుర్తించాలి. వ్యాయామం చేయాలని చెప్పడమే కాదు.. చేసి చూపించాలి. నేటి కాలంలో సాంకేతికత పెరగడం వల్ల కొద్ది దూరం కూడా నడవలేకపోతున్నారు. కనీసం 2వేల అడుగులు కూడా వేయలేని పరిస్థితి. దీంతో చిన్న వయసులోనే గుండెపోటు బారిన పడుతున్నారు. ఫిట్‌నెస్ ప్రాధాన్యతపై విస్తృత చర్చ జరగాలి. ఆరోగ్య భారత్ కోసం అందరూ ముందుకు రావాలి. ఫిట్‌నెస్ ఆవశ్యకతపై వీడియో రూపొందించి అన్ని పాఠశాలల్లో అవగాహన కల్పిద్దాం. క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొదిద్దాం. ఆరోగ్యకరమైన జీవితానికి ఫిట్‌నెస్ కంటే ప్రత్యామ్నాయం లేదు. విజయానికి ఎలివేటర్ ఉండదు.. మెట్లెక్కి చేరుకోవాల్సిందే. ఆరోగ్యకరమైన వ్యక్తి.. ఆరోగ్యకరమైన కుటుంబం.. ఆరోగ్యకరమైన సమాజం.. నవ భారతాన్ని ఆరోగ్య భారతంగా తీర్చిదిద్దేందుకు మార్గాలివే అని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులను మరోసారి అభినందించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

## సమీర్ దేశానికే గర్వకారణం

ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సమీర్ సంస్థకు శంకుస్థాపన చేయడం ఆయన గుర్తు తెచ్చుకున్నారు. పరిశోధనల స్థాయి నుండి మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ మెంటల్ ఎఫ్ ఎక్స్ పై పరిశోధనతో క్యాన్సర్‌ను నయం చేసే వైద్య పరికరాలను తయారు చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు.

**అమ్మపాలతో.. నాన్న వేలితో నేర్చిన భాష మాతృభాష**

**మాతృభాషను కాపాడుకోకపోతే చరిత్ర కాలగర్బంలో కలిసిపోతుంది**

**మాతృభాషా దినోత్సవం**

మాతృభాషా దినోత్సవం సంధర్బంగా ఆయన తెలుగులో మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారు. అమ్మపాలతో.. నాన్న వేలితో నేర్చిన భాష మాతృభాష. మాతృభాషని ప్రతీ ఒక్కరూ గౌరవించాలి ఎన్ని భాషలను నేర్చుకున్నా మాతృభాషను మరిచిపోకూడదన్నారు. మాతృభాషను కాపాడు కోవడానికి ప్రభుత్వాలు కృషిచేయాలని, ప్రాథమిక విద్యను భోధించడం మాతృభాషలో తప్పనిసరి చేయాలన్నారు. ఏపిలో అన్ని ప్రభుత్వ ఉత్తర్వులన్నీ మాతృభాష తెలుగులోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. షాపులు, సంస్థల పేర్లు తెలుగులోనే ఉండాలి. తగిన చర్యలు తీసుకుంటేనే తెలుగు భాష మనుగడ కొనసాగుతుంది. మాతృభాషను కాపాడుకోకపోతే చరిత్ర కాలగర్బంలో కలిసిపోతుందన్నారు. రాజ్యసభలో మాతృభాషలో ఎం.పిలు ప్రసంగించేలా చైర్మన్ హోదాలో నిబంధనలు మార్చినట్లు తెలిపారు. సమీర్ సంస్థల డైరెక్టర్ జనరల్ సురభా రణడే, తమ సంస్థ సాధించిన విజయాలు చేపడుతున్న ప్రాజెక్టుల గురించి వివరించారు . మైటి రిప్రజెంటేటివ్ గీతా కర్థపాలియ సంస్థ పనితీరును ప్రముఖ శాస్త్రజ్ఞుల గురించి తెలియజేశారు. ప్రోగ్రాం డైరెక్టర్ సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

## వచ్చే ఏడాది నుంచే వైఎస్సార్ చేయూత

క్రమం తప్పకుడా తనిఖీలు చేయాలని సూచించారు. బడుల్లో 9 రకాల సౌకర్యాలను మూడు దశల్లో కల్పించాలన్నారు. వచ్చే ఏడాది నుంచి పాఠశాలలు తెరిచే సమయానికే యూనిఫారాలు, పుస్తకాలు అందాలని స్పష్టంచేశారు. ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండాలని, ఆ మేరకు అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు బిల్లు సిద్ధం చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. సాలూరులో గిరిజన విశ్వ విద్యాలయం, పాడేరులో గిరిజన వైద్య కళాశాల, కురుపాంలో ఇంజినీరింగ్ కళాశాల, ఏడు ఐటీడీఏల్లో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. అరకు, పాలకొండ, పార్వతీపురంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి పచ్చజెండా ఊపారు. ఆ మేరకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. గిరిజనులకు అటవీ భూముల పట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో భాగమే

జమ్ము కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దీంతో లద్దాఖ్ ప్రాంతానికి జమ్ము కశ్మీర్‌తో సంబంధాలు ఉండవు. ఈ ప్రాంత అభివృద్ధి నేరుగా కేంద్రం కనుసన్నల్లో జరగనుంది.ఈ నేపథ్యంలో లద్దాఖ్ ప్రాతాన్ని కేంద్ర రక్షణమంత్రి సందర్శించి అక్కడి భద్రతా పరిస్థితులను సమీక్షించనున్నారు. అనంతరం స్థానిక అధికారులతో సమావేశం కానున్నట్లు రక్షణ అధికారులు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారికి ఎలా సహాయపడుతుందో అక్కడి అధికారులతో చర్చించనున్నారు.

## ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో
# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీగేయ రచయత సుద్దాల అశోక్ తేజ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ప్రణాళిక ప్రకారం చదివి తల్లి దండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన న ృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటి సీఈఓ శ్రీనివాసరావు, ప్రశాంతి విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు,అద్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ అన్న సమారాధన - విశేష స్పందన

**వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభం**



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో మరిడిమంబ పండుగ గురువారము అంగరంగ వైభవంగా జరిగింది. వేకువజామునుండీ భక్తులు అందరూ అమ్మ వారిని దర్శంచికొని ప్రత్యేక పుజలు చేసారు వెట్కాసిపి రాష్ట సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, చుక్కసన్యాశిరావు, సిరపురపు అప్పలనాయుడు, చుక్కరాము నాయుడు,పైలపోతినాయుడు,బండారురామారావు,పైలటివి అప్పారావు, పైలహరేష్ ,పైలరామ చంద్రరావు తథితర్లు అమ్మవారిని దర్శించు కోని ప్రత్యేకపూజలు చేసారు.అనంతరము అమ్మవారి అలయం వద్ద ఎర్పాటుచేయబడిన అన్న సమారాదనను వైసిపి రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు చేతులుమీదగా ప్రారంబించారు. భక్తులు అందరూ ఈఅన్న సమారాదనలో పోల్గోనీ అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి.



హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా విజయనగరం జిల్లాలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించిన ఒలింపిక్ అసోసియేషన్ కార్యక్రమంలో క్రీడాకారులకు సత్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ.

# హెచ్‌పీసీఎల్ వారిచే స్వచ్ఛతా స్లోగన్ పోటీలు

- కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి హెచ్‌పిసిఎల్ కృషి
- సంస్థ మేనేజర్ రాజకిరణ్ కుమార్



ఆరిలోవః ఆగస్టు 16 నుండి 31 వరకు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా గురువారం స్వచ్ఛతా స్లోగన్ పోటీలు నిర్వహించారు. ఆరిలోవలో నెలకొల్పిన స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో విశాఖ జిల్లాలోని 79 పాఠశాలలో ఒకేరోజున 70,121 విద్యార్థులు తమ స్లోగన్‌లను రాసి యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజరు కాండ్రేగుల రాజకిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఇంతమంది చిన్నారులు ఒకేసారి పాల్గొనడం ఒక రికార్డుగా అభివర్ణించారు. ఇందులో పాల్గొన్న 3 పాఠశాలలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు, ఉత్తమ స్లోగన్లకు బహుమతులు ముగింపోత్సవమైన ఆగష్టు 31న కళాభారతి ఆడిటోరియంలో విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందజేస్తామని తెలియజేశారు. స్వచ్ఛతపట్ల నేటి బాలల నిబద్ధతకు ఇటువంటి కార్యక్రమాలు అద్దం పడుతాయని, ఇప్పటికే చాలా వరకు ప్రజలలో స్వచ్ఛత పట్ల అవగాహన పెరిగిందని, దీనిని మరింత ముందుకు తీసుకు వెళ్ళి 100% కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి హిందుస్థాన్ పెట్రోలియం తన వంతు పాత్ర పోషించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని సంస్థ జనరల్ మేనేజరు కే.నగేష్ అన్నారు. ఈందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి మనసూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గీతం వేదికగా సౌత్ జోన్ మహిళల టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ ఏడాది అక్టోబర్ 10 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయం మహిళల టెన్నిస్ పోటీలు నిర్వహించడానికి అసోసియేషన్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీస్ (ఎఐయు) నిర్ణయించిందని గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. దక్షిణ భారత దేశంలోని దాదాపు 20 విశ్వవిద్యాలయాల జట్లు ఈ పోటీలకు హాజరుకానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల విశ్వవిద్యాలయాలు సెప్టెంబర్ 7వ తేదీలోగా తమ ఎంట్రీలను గీతం స్పోర్ట్స్ బోర్డుకు అందజేయాలని సూచించారు. గడువు తేదీ ముగిసిన అనంతరం సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు ఫిక్సర్లు ఖరారు చేస్తామని గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి వెల్లడించారు.

# అడివివరం శాఖా గ్రంథాలయంలో గ్రామ సచివాలయ నమూనా పరీక్షలు



సింహాచలం: 72వ వార్డు పరిధి సింహాచలం అడివివరం శాఖా గ్రంథాలయంలో గ్రామ సచివాలయ నమూనా పరీక్ష గురువారం నిర్వహించారు. ఈ పరీక్షలకు 35 మంది నిరుద్యోగులు హాజరవగా ఈ కార్యక్రమానికి సింహాచలం దేవస్థానం ఎఈఓ వై శ్రీనివాసరావు, సూపరెంటెండింట్ రాజేంద్రకుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రంథాలయాదికారి రాజాను, వారికి సహకారాన్ని అందించుచున్న గ్రందాలయాదికారులు మూర్తి మురళీకృష్ణ, నరసింహం, అజయ్ కుమార్లను అభినందించారు. ఎ.ఇ.ఓ. నమూనా ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించి, పరీక్ష ప్రారంభించారు.

# కిల్లో పుష్ప హత్యపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి
- ఐద్వా, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ
- జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

విశాఖపట్నంః కిల్లో పుష్ప హత్య తీరుని చూస్తే పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయని, దీనిపై సరియైన విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా సంఘం, గిరిజన సంఘం సంయుక్తంగా ర్యాలీ నిర్వహించి జిల్లా ఎస్పీని, జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించాయి. మృతురాలి భర్త పుంకురు మహేష్‌కు తెలియకుండా ఈ హత్య జరగదని అతని మొదటి భార్య మెట్ట రాజేశ్వరీ ఆమె తల్లిదండ్రులు మరికొంత మంది కలిసి హత్యచేసి వుంటారని మృతురాలు తల్లిదండ్రులు భావిస్తున్నారు. మొదటి భార్య మెట్ట రాజేశ్వరీ, రెండవ భార్య కిల్లో పుష్ప భర్త పుంకుర మహేష్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం భర్త మహేష్ పుష్ప దగ్గర ఆ రాత్రి వుండాలి. కాని ఆ రోజు మహేష్ పుష్ప దగ్గర లేడు. అంతేకాకుండా మొదటి భార్య రాజేశ్వరీ మహేష్‌కి ఒంట్లో బాగోలేదని పుష్ప దగ్గరికి వచ్చి ఆమెకు తీసుకెళ్ళినట్లు పోలీసుల ఎంక్వాయిరీలో తేలింది. కాని సంఘటన జరిగి స్థలం, మృతురాలు శరీరంపై దెబ్బలు, అట్లాగే చెప్పులు ఒక్క దగ్గర బట్టలు లేకుండా అర్ధనగ్నంగా పడి వుండటంతో పుష్పపై అత్యాచారం కూడా జరిగి వుంటుందని భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

మృతురాలు కుటుంబం గిరిజన జాతికి చెందిన నిరుపేద కుటుంబం. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైనందున కిల్లో పుష్ప కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, మృతురాలి తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, 5 ఎకరాల భూమి ఇతర రాయితీలు ఇవ్వాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరిగతిన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. దీనిపై జిల్లా ఎస్పి, జిల్లా జాయింట్ కలెక్టర్‌లు సానూకూలంగా స్పందించారు. ఒక్కర్ని అరెస్టు చేశాం. మిగతా దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, మృతురాలి తల్లిదండ్రులు కిల్లో పుణ్యవతి, పరుశరాం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి వి.వి.జయ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి.బాలదేవ్, గ్రామస్తులు కొర్రా రమేష్, కిల్లో బాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టివలస ఒప్పందంపై హైకోర్టు స్టే... ప్రభుత్వానికి చెంపపెట్టు




తగరపువలసః చిట్టివలస జూట్‌మిల్లు ఒప్పందం నిలుపుదల చేయాలని రిట్‌పిటిషన్ నెం 10759/2019 పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తేది.27-8-2019న స్టే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ తీర్పుపట్ల సిఐటియు విశాఖ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తోందని ఎ.పి. సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ నరసింగరావు తెలిపారు. చిట్టివలస జూట్‌మిల్లు కార్మికులకు ప్రభుత్వం, యాజమాన్యం కుమ్మక్కై ద్రోహపూరితమైన ఒప్పందం చేసింది. ఆనాటినుండి సిఐటియు మొదటి నుండి చిట్టివలస జూట్‌మిల్లు తెరిపించాలని, కార్మికులకు ఇవ్వవలసిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసింది. యాజమాన్యం చట్టాలన్నింటిని తుంగలో తొక్కింది. కోర్టుతీర్పును సైతం దిక్కరించి కార్మికులకు ద్రోహం చేసే విధంగా వ్యవహరించింది. పేమెంట్ ఆఫ్ వెజ్ కోర్టు కార్మికులకు బకాయిపడ్డ సుమారు రు.150 కోట్ల రూపాయలను వడ్డీతో సహా చెల్లించాలని 2010 సంవత్సరలోనే తీర్పు ఇచ్చినా కార్మికులకు డబ్బులు చెల్లించకుండా యాజమాన్యం మోసం చేసింది. తాను అధికారంలోకి వస్తే జూట్‌మిల్లు తెరిపిస్తానని జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో హామీ ఇచ్చారు.

ఈ వాగ్దానాన్ని తుంగల్లోతొక్కి జూట్‌మిల్లును శాశ్వతంగా మూసివేసే విధంగా స్థానిక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్మిక శాఖ మంత్రి తప్పుడు ఒప్పందం చేశారు. కేవలం రు. 50 కోట్ల రూపాయలతో 6వేల మందికి ఉపాధి కల్పించే భారీ కాంపోజిట్ జూట్‌మిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన చిత్తశుద్ధితో తెరిపించాలి. కార్మికులకు రావాల్సిన గ్రాట్యూటీ, బోనస్ బకాయిపడిన వేతనాలు తక్షణం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# దత్త పీఠాధిపతి ఆశీస్సులు పొందిన ఏయూ వీసీ ప్రసాద రెడ్డి

## చింతామణి గణపతికి పూజలు



మైసూరుః దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి దంపతులు గురువారం ఉదయం దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. సిరసపల్లి దత్తక్షేత్రంలో జరుగుతున్న ఈ గణపతి మహాయాగంలో భాగంగా విచ్చేసిన శ్రీ స్వామివారిని దర్శించుకుని, ఆశీస్సులు పొందారు. ముందుగా చింతామణి గణపతిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో వీసీ దంపతులు పూజలు నిర్వహించి, నక్షత్రవనాన్ని దర్శించారు. దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వీసీ ప్రసాద రెడ్డి దంపతులకు ఆశీస్సులు అందించి జ్ఞాపికను బహూకరించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకి చేరాలి

- వాలెంటిర్‌లకు గుర్తింపు కార్డులు అందజేత
- వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే రాజు




కంచరపాలెం : ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకి చేరాలని ఆదిశగా వార్డు వాలంటరీలు విదులు నిర్వహించాలని వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే రాజు పెర్కొన్నారు. ఈమేరకు నూతనంగా ఎంపికైన వార్డు వాలెంటిర్ లకు జివియంసి 40 వ వార్డు జీవీఎంసీ కార్యలయంలో వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే రాజు చేతుల మీదుగా గురువారం ఉదయం వార్డు వాలెంటిర్ లకు గుర్తింపు కార్డులు అందజేశారు. సందర్భంగా కే.కే రాజు మాట్లాడుతూ ప్రతి వాలెంటిర్ ప్రభుత్వ పథకలను ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. వాలెంటిర్లు తమకు అప్పచెప్పిన ప్రతి పనిని ఉత్సాహంగా చెయ్యాలనరు. అర్హులైనా ప్రతి పెదవారికి ప్రభుత్వ, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రభు త్వానికి మంచి పేరు రావాలంటే అధి కేవలం వాలెంటిర్ వల్లె సాధ్యమన్నారు . ఈ కార్యక్రమలో 40 వ వార్డు వైసీపీ అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ సదారం చిన్న అప్పారావు, జిల్లా వైసీపీ పార్లమెంట్ కార్యదర్శి షేక్.బాబ్జీ, ఎన్.భాస్కర్ రావు, చిరంజీవి, ఝాన్సీ, రామలక్ష్మి, సుశీల, ఆదిలక్ష్మి, నారాయణరెడ్డి, నాగరాజు, కృష్ణ, అల్బట్, రమేష్, జివియంసి ఎపిడిఒ చిట్టిబాబు, సీడీఓ దొరబాబు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కార్యకర్తలు కృషిచేయాలి



అచ్యుతాపురం : ప్రధాని నరేంద్ర మోడీ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కార్యకర్తలు కృషిచేయాలని నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్ చార్జ్ పేకేటి రాజారావు అన్నారు . గురువారం స్థానిక పార్టీ కార్యలయంలో యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాశినాయుడు అధ్యక్షతన జరిగిన కోర్ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు . మండల స్థాయిలో సెప్టెంబర్ 11 నుండి 31 లోపు బూత్ కమిటీలు , శక్తి కేంద్రాలు ఎర్పాటు చేసి పార్టీ జిల్లా అధ్యక్షులకు పంపించాలన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గొంతిన భక్త సాయిరాం , రాజాన రాజు , మేరుగు కాసుబాబు , పప్పు ఈశ్వరరావు ,పల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గాజువాక బార్ అసోసియేషన్‌కు చోటు



గాజువాక: బెజవాడ బార్ అసోషియోన్ సారథ్యంలో కృష్ణా జిల్లా అడ్వకేట్స్ క్రికెట్ అసోషియోషన్ నిర్వహిస్తున్న 13వ అంతర్ జిల్లా రాష్ట్ర స్థాయి న్యావాదుల క్రికెట్ టోర్నమెంట్‌లో గాజువాక బార్ అసోషియోషన్‌కు స్థానం దక్కిందని గాజువాక బార్ అసోషియోషన్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గాజువాకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి సెప్టెంబర్-2 వరకు నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో బార్ అసోషియోషన్ క్రికెట్ టీ పాల్గొని విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో స్థానం దక్కినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో 14టీంలు పాల్గొంటున్నాయని, సెప్టెంబర్ 2వ తేదీన ఫైనల్ తో ముగుస్తాయని అన్నారు. జస్టిస్ శేషసాయి, సోమయాజులు, యం.వి.రమణ, బార్‌కౌన్సిల్ చైర్మన్ ఈ పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు.

# వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పని సరి

- ఉత్సవాల పేరిట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- స్కూల్ , కళాశాల , మస్జిద్ , చర్చులు వద్ద 10 డిస్టుల్ సౌండ్ మించరాదు
- వినాయక చవితి మండపాలవద్ద నిత్యం ఇద్దరు కమిటీ సభ్యులు పర్యవేక్షించాలి
- ప్రతి మండపం వద్ద అగ్ని మాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి

- వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి స్వరూప



కంచరపాలెం : వినాయక చవితి ఉత్సవ నిర్వహకులు తప్పగా అనుమతులు తీసుకొవాలని వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి స్వరూప పెర్కొన్నారు. ఈమేరకు వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వహకులు పాటించవలసిన నిబంధనలగురించి విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమే మాట్లడుతూ ఉత్సవ కమిటీ నిర్వహకులు ముందుగా జీవీఎంసీ, ఎలక్ట్రికల్ , అగ్నిమాపక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి అనుమతులు పొందిన అనంతరం తమ కార్యలయం నుండి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ప్రతి వినాయక మండపాలవద్ద అగ్నిమాక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముక్యంగా స్కూల్ , కళాశాల , మస్జిద్ , చర్చులు వద్ద 10 డిస్టుల్ సౌండ్ మించరాదని వివరించారు .రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టం వినియోగించరాదని అలా చేస్తే చర్యలు తప్పవన్నారు . అదేవిదంగా నిమర్జన సమయంలో వినాయక ప్రతిమను ఏ మార్గం వైపుగా తీసుకువెళ్తారో అన్న ముందస్తు సమాచారం పోలీసు లకు తెలపాలని సూచించారు . ఊరేగింపు సమయంలొ అసభ్యకర కర నృత్య ప్రదర్శనలు చెసినట్లు తమకు పిర్యాదులు అందేతే కఠినంగా వ్యవహరిస్తమని తెలిపారు . అదేవిదంగా మండపాల వద్ద నృత్య ప్రదర్శనలు నిర్వహించరాదని , అలాగే మండపాల పరిశర ప్రాంతల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలని తెలియజేశారు . అనుమతులు ఎలా పొందాలన్న విషమై ఇప్పటికే గణేష్ ఉత్సవ్ 2019 . ఎఁిఎ పేరిట యాప్ రూపొందించడం జరిగిందని యాప్ లో నాలుగు దశల్లో అప్లికేషన్ నింపవలసి ఉంటుందని అందులో మొదటి దశ ( అప్లై ) బటన్ పై క్లిక్ చేసి, నిర్వాహకుల వివరాలు, చిరునామా, వివరాలు తేదీ, సమయం మరియు ప్రదేశం నింపాలన్నారు . రెండవ దశ ;మున్సిపాలిటీ, ఫైర్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, లౌడ్ స్పీకర్స్ మొదలైన విభాగాలకు చెల్లించిన రశీదులను అప్‌లోడ్ చేయడానికి అప్‌లోడ్ రసీదులు బటన్ పై క్లిక్ చేయలని . రశీదులను అప్‌లోడ్ చేయడానికి మీ మొబైల్‌లో స్వీకరించబడిన అప్లికేషన్ ఐడిని ఉపయోగించాలన్నారు . మూడవ దశ ; మీ దరఖాస్తును పైన పేర్కొన్న విభాగాలు ఆమోదించిన తర్వాత మీ ఫొన్ కి స్లొంకిప్త సమాచారం అందుతుందన్నారు. నాల్గవ దశ , మీరు మీ ఫోన్ లో స్లొంక్లిప్త పొందిన తరువాత, డౌన్‌లోడ్ క్యూఆర్ కోడ్ పై క్లిక్ చేసి, క్యూఆర్ కోడ్‌ను డౌన్‌లోడ్ / ప్రింట్ చేయడానికి అప్లికేషన్ ఐడిని ఎంటర్ చేసి వినాయక మండపాల వద్ద ఉంచాలని సూచించారు. తమ పరిది లో ఉన్న వినాయక మండపాల వద్ద ప్రత్యేక నిఘా పెడతామన్నారు .

# అప్పన్నకు వెండి శటారి బహుకరణ



సింహాచలం : సింహగిరకొండపై కొలువై ఉన్న ఆ సింహాద్రి నాధునికి విశాఖ జిల్లా దేవరాపల్లి మండలం తారువ గ్రామానికి చెందిన ఎంఎల్ ఏ బూడి ముత్యాల నాయడు సుమారు 410 గ్రాములు బరువు గల వెండి శటారిని వారి కుటుంబ సభ్యులు ఆలయ ఏ ఈ ఓ పులి రాంబాబు అందజేయగా వారికి వస్తువు రశిదు మరియు స్వామి వారి దర్శనం వారికి కల్పించారు.

# బ్యాంకు మోసాలు ఎంత పెరిగాయంటే...

దిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులను మోసం చేసిన ఘటనలు 74 శాతం పెరిగాయని భారతీయ రిజర్వు బ్యాంకు వెల్లడించింది. 2018-19 ఏడాదిలో వినియోగదారులు రూ.71,543 కోట్ల మేరబ్యాంకులకు కుచ్చు టోపీ పెట్టగా.. గత ఆర్థిక సంవత్సరంలో రూ.41,167 కోట్ల మేర మోసాలు జరిగాయని ఆర్బీఐ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. వినియోగదారుల మోసాలను బ్యాంకులు గుర్తించగలిగిన సరాసరి సమయం 22 నెలలుగా ఉందని పేర్కొంది.

నివేదికలోని అంశాల ప్రకారం.. అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎక్కువగా ఈ మోసాలను ఎదుర్కొన్నాయి. తర్వాతి స్థానంలో ప్రైవేటు, విదేశీ బ్యాంకులు ఉన్నాయి.

# విజయభాను సంపాదకీయం

## వృద్ధికి ఈ-కామర్స్ సంస్థలు

ఫ్రాన్స్‌లోని బియారిట్జ్ నగరంలో జీ-7 దేశాల శిఖరాగ్ర సదస్సు అత్యంత పేలవంగా సాగడం వర్తమాన అంతర్జాతీయ రాజకీయ-ఆర్థిక పరిస్థితికి నిదర్శనం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పెడసరి వైఖరి మూలంగా యూరప్ దేశాలతో ఏకాభిప్రాయం సాధించలేకపోయారు. వాతావరణ మార్పు సమస్యపై చర్చలకు ట్రంప్ కనీసం హాజరుకాకపోవడం ఆయన మొండివైఖరిని తెలుపుతున్నది. అమెరికా చైనా వాణిజ్య యుద్ధ ప్రభావం ఇతర దేశాల మీద కూడా పడుతున్నది. రెండు దేశాల మధ్య సఖ్యత కుదుర్చడానికి యూరప్ దేశాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇరాన్ సమస్యపై అమెరికా, యూరప్ దేశాల వైఖరులు భిన్నంగా ఉన్నాయి. ఈ వివాదాన్ని కొలిక్కి తేవడానికి ఫ్రాన్స్ తీవ్ర ప్రయత్నం చేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి జావేద్ జరీఫ్ జీ-7 దేశాల సమావేశ స్థలికి చేరుకొని ఫ్రాన్స్, బ్రిటన్, జర్మన్ అధికారులతో చర్చలు జరిపారు. వచ్చే కొద్దివారాలలో రాజీ కుదురుతుందని అంటున్నారు. కానీ సౌదీ అరేబియా ముందు పెట్టి గల్ఫ్ దేశాల చిత్రపటాలు మార్చాలనే భారీ అజెండాతో ఉన్న అమెరికా ఇరాన్‌లోకి పాలక వ్యవస్థను కూల్చివేయాలనే పట్టుదలతో ఉన్నది. ఈ నేపథ్యంలో రాజీ కుదుర్చడం అంత సులభం కాదు. రష్యాను జీ-7 కూటమిలోకి తేవాలని ట్రంప్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మిగతా సమస్యలు ఎట్లా ఉన్నా జీ-7 పారిశ్రామిక దేశాల కూటమి కనుక కనీసం ఆర్థిక అంశాల పరిష్కారానికి పూనుకోవలిసింది. ప్రపంచా న్ని పీడిస్తున్న ఆర్థికమాంద్యంపై అర్థవంతమైన చర్చ సాగనేలేదు. ప్రపంచీకరణ ప్రారంభమైన తర్వాత యూరప్ దేశాల ఆర్థికవ్యవస్థలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అసమానతలు సామాజిక సంక్షోభాలకు దారితీస్తున్నాయి. ఈ సామాజిక అనిశ్చితిని ఉపేక్షిస్తే ఆర్థిక వ్యవస్థలు, పాలకవ్యవస్థలు కుప్పకూలిపోతా యి. ఒకవైపు ప్రపంచీకరణ నేపథ్యంలో అమలవుతున్న ఆర్థికసంస్కరణలు, మరోవైపు ట్రంప్ వంటి జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టే నాయకులు ప్రపంచాన్ని మరింత సంక్షోభం వైపు నెట్టే సూచనలు కనిపిస్తున్నప్పటికీ, జీ7 చర్చలు అందుకు దీటుగా సాగలేదు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు బలహీన పడటంతో అమెరికా, నాటో కూటమి యథేచ్ఛగా తమ ఆధిపత్య విధానాలను అమలుచేస్తున్నాయి. రాజ్యాల మధ్య విభేదాలు ఎట్లా ఉన్నా ప్రపంచాన్ని ఉమ్మడిగా పీడిస్తున్న సమస్యలపైన కూడా ఐక్యరాజ్యసమితి చూపే చొరవకు ప్రాధాన్యం లేకుండా పోతున్నది. అం దువల్ల జీ-7 వంటి దేశాలు సమావేశమైనప్పుడు ఆర్థికాది అంశాలు చర్చకువచ్చి పరిష్కారానికి నోచుకోవాలనే ఆశాభావం వ్యక్తం కావడం సహజం. కానీ ఇటీవలికాలంలో జీ-7 వంటి ఉమ్మడి వేదికలపై కూడా భావ సారూప్యం కరువైంది. జీ-7 చర్చల్లో ఒక కొలిక్కివచ్చిన అంశంగా డిజిటల్ పన్ను వివాదాన్ని చెప్పుకోవచ్చు. డిజిటల్ టాక్స్‌పై ఎంతో చర్చించిన మీదట అమెరికా, ఫ్రాన్స్ మధ్య అవగాహన కుదిరింది. ఫ్రాన్స్ నుంచి ఆదాయం పొందుతున్న పెద్ద సంస్థలపై ఆ దేశం మూడు శాతం పన్ను విధించింది. దీనిపై అమెరికా ఆగ్రహించింది. తాము ఫ్రెంచి మద్యంపై అదనపు పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఆస్ట్రియా, బ్రిటన్, స్పెయిన్, ఇటలీ తదితర దేశాలు కూడా పన్ను వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. దీన్ని అరికట్టాలని అమెరికా భావిస్తున్నది. జీ-7 దేశాల సమావేశాల సందర్భంగా అమెరికా, ఫ్రాన్స్ రాజీకి వచ్చాయి. ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిజిటల్ టాక్స్‌పై చర్చ లు సాగుతున్నాయి. ఈ చర్చలో ఏ మేర పన్ను విధించాలనేది నిర్ణయం కావచ్చు. అంతర్జాతీయ ఒప్పందం కుదిరేవరకు ఫ్రాన్స్ మూడు శాతం పన్నును కొనసాగిస్తుంది. ఆ తర్వాత అవసరమైతే ఈ పన్ను వసూళ్ళను ఆయా సంస్థలకు తిరిగి చెల్లిస్తుంది. సాధారణ వ్యాపారాలకు కేంద్ర కార్యాలయం ఉత్పత్తి లేదా అమ్మకం కేంద్రాలుంటాయి. వీటిపై పన్ను విధించడం సులభం. కానీ డిజిటల్ వ్యాపారాలపై ఇది వీలుపడదు. ఈ వ్యాపారాలు సాగిస్తున్న దేశాలలో సంస్థలు భౌతికంగా నెలకొల్పి ఉండవు. ఫేస్‌బుక్, అమెజాన్ వంటి సంస్థలు ఇతర దేశాలలో కార్యాలయాలు లేకుండానే వ్యాపారాలు సాగిస్తుంటాయి, సేవలు అందిస్తుంటాయి. ఈ కొత్తరకం వ్యాపారాలు ఎక్కువగా మేధో ఆస్తులు కలిగి ఉంటాయి. ఇవి ఒకచోట నిలకడగా ఉండాలని లేదు. తాము వ్యాపారం చేస్తున్న దేశాలలో విస్తారంగా వినియోగదారులను కలిగి ఉంటాయి. కానీ ఉద్యోగులు ఉండరు. లాభాలు మాత్రం భారీగా ఉంటాయి. అందువల్ల ఈ కొత్త ఆర్థిక రంగంపై పన్నుల విధింపునకు విధివిధానాలను ఖరారు చేసుకోవలసి ఉంటుంది. భారత్ కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నది. అమెరికా నుంచి ఒత్తిడులకు గురవుతున్నది. దేశీయంగా ఈ కామర్స్ సంస్థలను వృద్ధి చేసుకోవాల్సి అవసరం ఉంది. భవిష్యత్తులో ఖరారయ్యే అంతర్జాతీయ విధానాలకు అనుగుణంగా దేశీయ నియమాలు సర్దుబాటు చేసుకోవలసిన పరిస్థితి రావచ్చు.

## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం: గురువారం నర్సీపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా వారి ఆదేశాల మేరకు భాషా దినోత్సవం 2019-20మండల స్థాయి పోటీలు జరిగాయి. భాషాదినోత్సవాలు చివరి రోజున తెలుగు భాషలకు సంబంధించిన వ్యాస రచన, డిబేట్, నాటికలు, పద్య పోటీలు, నృత్యం వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం ఏఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మన మాతృభాష అయిన తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థులందరు తెలుసుకొని తెలుగు భాషను గౌరవించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను పాటలు తిలకించి విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా ఆళ్ల వరప్రసాద్, కె. కనకరాజులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్యుతం, సిఆర్‌పిలు రుత్తల రాజాచంద్ర పి.వెంకట్రావు, ఎం.లోకేష్ ఎమ్.అమృతవర్ణిణి, సిహెచ్.రామలక్ష్మీ, వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీఢీకొని హెూంగార్డ్ మృతి

భీమునిపట్నం: తగరపువలస హైవే వలంద పేట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో హోం గార్డ్ ధనుంజయ్ మృతి చెందాడు. భీమిలీ పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మోటార్ వెహికల్ మీద వెళుతున్న దనుంజయ్‌ని ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీ కొనడంతో అక్కడికడే చనిపోయాడు. సంఘటన దగ్గరకు సి ఐ శ్రీనివాసరావు సందర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 49వ వార్డులో జోన్-4 జెడ్సీ పర్యటన



సింథియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వ వార్డులో జోన్-4జెడ్సీ సింహాచలం గురువారం పర్యటించారు. వార్డులోని పలు సమస్యలపై ఆరా తీసారు. ప్రధానంగా పారిశుధ్య పనులపై ఆరాతీసారు. వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్ పలు సమస్యలను జెడ్సీ దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన జెడ్సీ సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. తడిపొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛవిశాఖనగర్‌గా తీర్చిదిద్దేందుకు స్థానికులు పూర్తి సహకారాన్ని అందజేయాలని కోరారు. అలాగే వార్డులలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. జెడ్సీ వెంట పారిశు ధ్యకార్మికులు, మలేరియా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.7 కోట్లు

- గడచిన 24 రోజులకు సత్యదేవుని హుండీ ఆదాయం. రూ.1,06,94,785/-.
- హుండీల లెక్కింపును పర్యవేక్షించిన ఈవో త్రినాధరావు
- హుండిల లెక్కింపులో పాల్గొన్న శ్రీహరి సేవా భక్తులు




అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు గురువారం నిర్వహించారు. గడచిన 24 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,06,94,785/-(ఒక కోటి, ఆరు లక్షల,తొంభై నాలుగు వేల, ఏడువందల ఎనభై ఐదు రూపాయలు) రాగా బంగారం 19 గ్రాములు,వెండి 658 గ్రాములు, యుఎస్ఏ కరెన్సీ 730 డాలర్లు,క్వార్టర్ సెంట్రల్ బ్యాంకు 3 రియల్,బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండ్ 20 పౌండ్స్,సింగపూర్ 4 డాలర్లు మరియు ఇతర విదేశీ మారక ద్రవంతో పాటు రద్దయిన కరెన్సీ రూ.44,000/- లభ్యమయ్యాయి.

ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్,ఆరై భాస్కర ప్రసాద్,మరియు దేవస్థానం అధి,కారులు,సిబ్బంది, పురోహితులు , అర్చకులు,నాయీ బ్రాహ్మణులు,విశాఖపట్నం కు చెందిన శ్రీహరి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు కంటి చికిత్సాశిబిరం నిర్వహణ




విశాఖపట్నం : పాస్ అండ్ టైల్స్, పెట్స్ ఆసుపత్రి, విశాఖపట్నం వారు మూగజీవులకు, పెంపుడు జంతువులకు డాక్టర్ నేరెళ్ళ శ్రీధర్ గారి ఆధ్వర్యంలో నగరంలో రెండు రోజుల పాటు ఈ చికిత్సా శిబిరాన్ని సిరిపురం వద్ద టైకూన్ హెూటల్ నందు మరియు లాసెన్స్ బే కాలనీలో గల పాస్ అండ్ టైల్స్ ఆసుపత్రి నందు నిర్వహించడం జరిగింది.

పాస్ అండ్ టైల్స్ సంస్థ 3వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ డి.బి. పాటిల్, డీన్, కామధేను యూనివర్శిటీ, గాంధీ నగర్ నుండి ఇక్కడికి విచ్చేసి పెంపుడు జంతువులను (కుక్కలు, పిల్లులు, గుర్రాలు) పెంచుకుంటున్న వారికి ఈ జంతువుల సంరక్షణ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు. అలాగే మానవుల కళ్ళకు ఎలాంటి వ్యాధులు వస్తాయో అలాగే పెంపుడు జంతువులకు కూడా వస్తాయి. కావున వాటిని క్రమం తప్పకుండా ఈ పెంపుడు జంతువులకు కంటి పరీక్షలు చేయించడం తప్పని సరి అని తెలియజేసారు. సుమారు 85 మంది ఈ క్యాంపులో పాల్గొన్నారు. వారు పెంచుకుంటున్న పెట్ డాగ్స్ని ఈ శిబిరంలో చికిత్సలు చేయించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డా. దివ్యేష్ నరేష్ భాయ్, కలేవాలాకు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కామధేను యూనివర్శిటీ వారు కూడా పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని డాక్టర్ డి. రామకృష్ణ, జాయింట్ డైరెక్టర్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఏనిమల్ హస్బండరీ, విశాఖపట్నంవారు ముఖ్య అతిధిగా విచ్చేసి కర్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ నేరెళ్ళ శ్రీధర్ చేస్తున్న సేవలను అభినందించారు.



## ఆర్థిక పరిస్థితులు చూసి ముందుకెళతాం

( మొదటి పేజీ తరువాయి )

మంది ప్రజలదని, ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందినది కాదని మరోసారి వ్యాఖ్యానించారు. రాజధాని ప్రాంతానికి సంబంధించి ఇంకా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని బొత్స అన్నారు. సమీక్షలో రాజధాని అంశంపై వాస్తవాలు పరిశీలించామని తెలిపారు. ముంపు సమస్య చర్చకు రాలేదన్నారు. రాజధాని విషయంలో ఎవరికీ అనుమానల్లేవని పేర్కొన్నారు. రాజధాని గురించి ఎవరో ఏదో చెబితే తనకేంటి సంబంధం అని మీడియాను ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితులు చూసి ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని బొత్స వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. ప్రభుత్వానికి ఎవరిపైనా కక్ష లేదన్నారు. సుజనాచౌదరి సహా, చంద్రబాబు వియ్యంకుడికి భూములున్నాయన్న తన మాటలకు తాను కట్టుబడి ఉన్నానని మంత్రి బొత్స అన్నారు. దీనికి సంబంధించిన జీవోలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు.

# ప్రతీ ఒక్కరిలో ఆరోగ్యం నింపేందుకు

## జాతీయ క్రీడా దినోత్సవం & ఫిట్ ఇండియా









( మొదటి పేజీ తరువాయి )

సర్వీసుల ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, నగర పోలీసు కమీషనర్ ఆర్ కె మీనా, జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్ , జి.వి.ఎం.సి కమిషనర్ శ్రీమతి జి.సృజన, అధిక సంఖ్యలో క్రీడా కారులు పాల్గొన్నారు. కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తేదిన ప్రముఖ ఒలింపిక్ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వై ఎస్ ఆర్ క్రీడా ప్రోత్సాహకాలు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోను ఆగస్టు 29 నుండి సెప్టెంబరు 4వ వరకు వారం రోజుల పాటు క్రీడా కారులను ప్రోత్సహించడానికి క్రీడా పురస్కారాలను అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారని ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ వయసుతో సంబంధం లేకుండా ఒత్తిడిని ఎదుర్కొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు, వారి ఆరోగ్య పరిరక్షణపై ఫిట్ నెస్ ఉండే విధంగా పిలుపు నిస్తూ భారత ప్రధాని నరేంద్రమోడి ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాలలో అంతర్జాతీయ విలువలతో కూడిన స్పోర్ట్సు సిటీ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేయనున్నామన్నారు. విశాఖ జిల్లా అగనంపూడిలో సుమారు 150 ఎకరాలలో అన్ని క్రీడలకు శిక్షణ ఒకే చోట ఉండే విదంగా దేశంలోనే అతి పెద్ద స్పోర్ట్సు సిటి కాంప్లెక్స్ ను నిర్మించడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న స్వర్ణపతక విజేతకు 5లక్షలు, రజిత పతక విజేతకు 4లక్షలు, కాంస్య పతక విజేతకు 3 లక్షలు నగదు ప్రదానం చేయడం జరుగుతుం దన్నారు. అదే విధంగా రాష్ట్రం నుండి జాతీయ స్థాయిలో గెలిచిన స్వర్ణపతక విజేతకు 1,25లక్షలు, రజిత పతక విజేతకు 75వేలు, కాంస్య పతక విజేతకు 50వేలు నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందన్నారు. మండల, జిల్లా స్థాయిలో స్థానిక క్రీడాకారులు , మధ్య, దిగువ తరగతి క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించడం తో పాటు పిల్లలలో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

రాష్ట్ర క్రీడలు మరియు యువజన సర్వీసు ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోను వై ఎస్ ఆర్ క్రీడాప్రోత్సాహకాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల నర్సరీలను ఏర్పాటు చేసి విద్యార్థులు వారికి నచ్చిన క్రీడలను ఎంచుకొని శిక్షణ పొందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మంచి ప్రతిభ కనపరిచే క్రీడాకారులకు స్కాలర్ షిప్‌లను అందించడం జరుగుతుందన్నారు. క్రీడలకు ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేసి వారికి ఉచిత వసతి సౌకర్యంతో పాటు 20 కోట్ల రూపాయలు ఖర్చుతో సెంటర్ ఆఫ్ ఎక్షలెన్స్‌లో మంచి కోచ్‌లను తీసుకు వచ్చి అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ అందించనున్నామని ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉందన్నారు. అథ్లెటిక్స్ లో 46 మంది శిక్షణ పొందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిట్ ఇండియా గవర్నమెంట్ క్రీడాకారులు కొరకు క్రీడలు - క్రీడలు ఒక్కరికే కాదు అందరికి ఫిట్ నెస్ అండ్ హెల్త్ అనే నినాదంతో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని నేడు ప్రారంభించిందన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు యోగా, జిమ్నాస్టిక్స్, కరాటే,హాకీ, వెయిట్ లిఫ్టింగ్ తదితరాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను దుశ్సాలువలతో ఘనంగా సత్కరించి మెడల్స్, కప్, సర్టిఫికేట్ లను అందచేసారు.

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు పిజివిఆర్ నాయుడు (గణబాబు,) తిప్పల నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్ శివశంకర్ , జి.వి.ఎం సి కమిషనర్ శ్రీమతి జి.సృజన, డి ఆర్ డి ఎ పిడి రామెరాహనరావు, జిల్లా క్రీడా మరియు యువజన సర్వీసు అధికారులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564363, 2569004

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన సబ్జెక్టులను AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు. అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19. పరీక్ష తేది : ఏప్రిల్/మే, 2020
7842353237, 9014548285

ASTROLOGY
శ్రీ శ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

## నాతవరంలో ఫిట్ ఇండియా కార్యక్రమం



నాతవరం : ఫిట్ ఇండియా దినోత్సవాన్ని సందర్భంగా గురువారం నాతవరంలో నాతవరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ వాలంటీర్లు, ప్రజలతో సమావేశమై క్విట్ ఇండియా యొక్క అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చినబాబు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఫిట్ ఇండియా కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపు నిచ్చారన్నారు. అందరూ వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గజలక్ష్మి, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి ఎమ్మెల్యే బాబురావు



కోటవురట్ల : రాష్ట్రాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని గురువారం పందూరు, రామచంద్రపురం, తిమ్మాపురం, టి.జగ్గంపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం దిశగా ముఖ్యమంత్రి పాలన సాగుతుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ రాజకీయం చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి ఎవరినీ క్షమించరన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అదనపు కార్యదర్శి ఆర్ఎస్.సీతారామరాజు, మండలాధ్యక్షులు పైల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాంధిక భాషను, వాడుక భాషలోనికి తీసుకొచ్చిన ఘనుడు గిడుగు రామమూర్తి



మాకవరపాలెం : గ్రాంధిక భాషను, వాడుక భాషలోనికి తీసుకొని వచ్చిన ఘనుడు గిడుగు రామమూర్తి పంతులని జూనియర్ కాలేజీ అధ్యాపకులు పి.శ్రీనివాసరావు అన్నారు. భాషోత్సవాల్లో భాగంగా గురువారం మాతృ భాషా దినోత్సవంను మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ తెలుగు పండింట్ కృష్ణవేణిని గౌతమిలలిత కళాశిక్షణా కేంద్రం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్యపోటీలు, నృత్య పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు.

CHANGE OF NAME
I, Edupuganti Murali Krishna S/o Edupuganti Subbarao, R/o.D.No.85-01-50/3, Sai Enclave Apartment, All Bank Colony, Rajahmundry, E.G.Dist., AP., hereby State that my Minor child Edupuganti Bharat Vikram Chowdary is changed as EDUPUGANTI BHARATH VIKRAM CHOWDARY

**In the Honourable Court of the XI th Addl Dist Judge at Visakhapatnam.**
**AS 412/18**
**Between:**
**M/s Andhra Pradesh State Finance Corporator**
**Rep by its Branch Manager, Visakhapatnam.**
**And**
**Smt Sunkara Shilpa & 2 others**
**...Appellant/Respondent**
**NOTICE**
**To**
**R2 M/s Arora Constructions Pvt Ltd**
**Rep by its Managing Director**
**23-35-1, Marine Enclave,**
**Main Road, Visakhapatnam.**
Please take notice that the above named Appellant have instituted the above A.S. against you and the matter stands posted for your appearance you are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **23-9-2019 at 10-30 AM** for your appearance in default of your appearance on that day the appelle will be heard and determined in your absence basing on the material available in the court.
**D.Dakshina Murthy**
**A.Srinivas**
**N.S.Mohan**
**Advocates**
**Visakhapatnam.**

## చోడవరంలో రాక్ ఫ్రెండ్స్ స్వచ్ఛంధ
# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

చోడవరం : చోడవరం పట్టణ శివారు గాంధీ గ్రామం ప్రభుత్వ హైస్కూల్ వద్ద రాక్ ఫ్రెండ్స్, చోడవరం కళాశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛంధ రక్తదాన శిభిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్.ఐ, బి.లక్ష్మీనారాయణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ ముఖ్యఅతిధులుగా పాల్గొని రక్తఅన శిభిరం ప్రారంభించారు. విశాఖపట్నం ఏఎస్.రాజా బ్లడ్ బ్యాంకు వైద్య సిబ్బంది 115 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సుమారు 150 మందికి పైగా యువత ఈ స్వచ్ఛంధ రక్తదాన శిభిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ స్పోర్ట్సు సెంటర్, ఐక్యత మరో చేయూత సంస్థ, రాక్ ఫ్రెండ్స్, చోడవరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు బహుళ ప్రయోజన శిబిరం : ఎంపీడీవో అరుణశ్రీ

మాకవరపాలెం : భారత ప్రభుత్వం కృత్రిమ అవయముల తయారీ సంస్థ, విశాఖపట్నం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖజిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కొరకు బహుళ ప్రయోజన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తేదీన నర్సీపట్నం నియోజకవర్గంకు సంబంధించి నర్సీపట్నం శారదాస్కూల్‌లో ఈ శిబిరం జరుగుతుందన్నారు. సహాయ ఉపకరణాలు అనగా మోటారుతో లేదా బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, చంక కర్రలు, కృత్రిమ అవయవాలు, కాలిపర్స్, శ్రవణ యంత్రములు, స్మార్ట్‌ఫోన్లు, డైసీ ప్లేయర్లు, లాప్‌టాప్‌లు, ఎంఆర్ కిట్స్ ఇచ్చుటకు అవసరమైన దివ్యాంగులను గుర్తించడం జరుగుతుందన్నారు. నైపుణ్య శిక్షణ కొరకు దివా&ంయగుల గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. మానసిక వికలాంగులకు ఉపకరించే లీగల్ గార్డియన్‌షిప్, నిరామయ ఆరోగ్య బీమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై ప్రత్యేకమైన అవగాహన కల్పిస్తారని అన్నారు. వసతి గృహాలు, ప్రత్యేక పాఠశాలలో ప్రవేశాల కొరకు దివ్యాంగులను ఈ శిబిరంలో గుర్తిస్తారన్నారు. ఆర్టీసి బస్సు పాసులు జారీ కొరకు ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనికి 40 శాతం ఆపైన వికలాంగత్వం కలిగిన వారు అర్హులన్నారు. బ్యాటరీ ఆపరేటడ్ ట్రైసైకిల్ మంజూరుకు 80 శాతం వైకల్యం తప్పనిసరి అన్నారు. చేతులు దృడంగా ఉండాలని, నెలకు రూ.15వేలు, సంవత్సరానికి రూ.1.80లక్షలు లోపు కుటుంబ ఆదాయం కలిగిన వారు అర్హులని తెలిపారు.

శిబిరానికి వచ్చే ముందు ఆదాయ దృవపత్రం, రేషన్ కార్డు, సదరం దృవపత్రం, ఆధార్ కార్డు, నాలుగు ఫొటోలు తీసుకు రావాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# అమ్మతనం నిండిన కమ్మనైన భాష తెలుగు



ముగింపు భాష దినోత్సవంలో మాట్లాడుతున్న అనంతగిరి ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ

అనంతగిరి : మండల కేంద్రంలో గల పెద్దూరు ఆదర్శ పాఠశాలలో గురువారం భాష దినోత్సవం ముగింపు కార్యక్రమం నుద్దేశించి ఏటీడబ్ల్యూ సూర్యనారాయణ మాట్లాడుతూ తెలుగుభాష. గొప్పతనం గూర్చి వివరిస్తూ తేనేకన్న తియ్యనైన మన భాషను విద్యార్థి దశ నుండే భాష యొక్క గొప్పతనమును తెలుసుకొని ప్రపంచానికే చాటి చెప్పాలని అలాగే మాతృభాష తెలుగు నీదని మరిచి పోకురా. అని ప్రపంచ నలుమూలల్లో ఉన్న తెలుగు వాడికి చాటి చెప్పే బాధ్యత ప్రతియొక్క తెలుగు వాడి పైన ఉందని వారుఅన్నారు, దేశభాషలందు తెలుగు లెస్స అని ఆనాడు శ్రీ కృష్ణాధేవరాయులు అన్నారని అలాగే తెలుగు భాష సుందర మైనది అని కవి శుభ్రమన్యభారతి అన్నారని ఆయన గుర్తుచేశారు. తెలుగు కీర్తి దశదిశలా చాటి చెప్పాలని మన తెలుగు భాషను కేంద్ర ప్రభుత్వం 2006 సంవత్సరములోనే ప్రాచీన హోదా లభించిందని అన్నారు.

గ్రామ పంచాయితీ కేంద్రాలలో గ్రంధాలయలు ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో తెలుగు గ్రంధాలు అందుబాటులో ఉంచి తెలుగు కీర్తి గ్రామ నలుమూలకు వ్యాపింప చేసి తెలుగు గొప్ప తనం ఉట్టిపడేలా ప్రభుత్వాలు, నాయ కులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల ఎడ్యుకేషనల్ అధికారి.ఎల్.బి.వెంకట్రావు, ఉపాధ్యాయ యూని యన్ యుటీఎఫ్ నాయకులు ఏస్.రాంబాబు పడాల్, ఎన్.మల్లేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో వ్యాయామం ఒక భాగం
## మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్



పెద్దాపురం : ఆరోగ్య పరిరక్షణలో వ్యాయామం ఒక భాగమని మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ అన్నారు. గురువారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫిట్ ఇండియా మూవ్ మెంట్ ప్రారంభం సందర్భంగా మున్సిపల్ మేనేజర్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ కమిషనర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీ మనిషి ఆరోగ్యం విషయంలో ఫిట్ గా ఉండాలనే ఆలోచనతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని దేశమంతటా ఈరోజు ప్రారంభించారని తెలిపారు.రోజులో 30 నిమిషాల పాటు వ్యాయా మం చేయడం ద్వారా శరీరానికి దృఢత్వం కలుగుతుందని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో మనిషి జీవించగలుగుతాడని అన్నారు.గతంలో చేపట్టినస్వచ్ భారత్ కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. భారతదేశాన్ని పరిపూర్ణమైన ఆరోగ్య దేశంగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రధాని ప్రారంభించారని తెలిపారు. ఇందులో భాగంగానే పెద్దాపురం పట్టణంలో ఈరోజు ర్యాలీ,సభ ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాకుండా భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈరోజు దేశమంతటా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.పూర్వం గ్రామాల్లో, పట్టణాల్లో కబడ్డీ,కోకో,తదితర క్రీడలు ఆడేవారని, ప్రస్తుత పరిస్థితుల్లో యువత సెల్ ఫోన్లో వీడియో గేమ్స్ కు పరిమితమవుతున్నారని, వీటికి స్వస్తి పలికి ఆటలు ఆడటానికి సమయం కేటాయించుకుని యువత మంచి ఆరోగ్యాన్ని పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మనిషి మందులు సేవించకుండా సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే ప్రతీ రోజు తప్పనిసరిగా వ్యయామాన్ని చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సభలో ఏర్పాటు చేసిన ఎల్ఇడి టీవీల ద్వారా ప్రధానమంత్రి ఫిట్ ఇండియా మూవ్ మెంట్ ప్రారంభ కార్యక్రమాన్ని, ప్రసంగాన్ని తిలకించారు.ఈ కార్యక్రమానికి ముందు ఫిట్ ఇండియా మూవ్ మెంట్ బ్యానర్లతో,ప్లకార్డులతో పురవీధుల్లో మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్, మున్సిపల్ మేనేజర్ నాగేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

## ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండుగ



కోటవురట్ల : పలు గ్రామాల్లో గురువారం మరిడిమాంబ అమ్మ వారి పండుగను ఘనంగా నిర్వహించారు. కోటవురట్ల వరహా నది ఒడ్డున గల మరిడమ్మ ఆలయానికి మండలం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## ఫిట్ ఇండియా ఉద్యమంలో పాల్గొంటున్న ఇగ్నో

**ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం**
**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొత్త పథకం**
**పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో కార్యక్రమాల నిర్వహణ**
**ఇగ్నో కార్యాలయంలో కార్యక్రమాన్ని వీక్షించిన ఉద్యోగులు, విద్యార్థులు**

విశాఖపట్నం : భారత ప్రభుత్వం గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిట్ ఇండియాఉద్యమంనబశ్; అనే కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఈ సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తూ దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. జాతిని ఆరోగ్యవంతమైన దారిలో నడపటానికి, సురక్షిత, ఆరోగ్యకరమైన భారతదేశాన్ని తయారుచేయడానికి ఈ ఉద్యమం దోహదపడాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగులు, విద్యా ర్థులు ఈ ప్రారంభ కార్యక్రమాన్ని దూరదర్శన్ ద్వారా వీక్షించారు. ఈ ఫిట్ ఇండియా ఉద్యమం లో భాగంగా స్థానిక ఇగ్నో ప్రాంతీయ కేంద్రం పరిధిలో కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, ఉద్యోగు లందరూ ఈ ఉద్యమం ఉద్దేశ్యాన్ని గ్రహించి, వివిధ ఆరోగ్య కార్యక్రమాలను రూపొందించుకుని, ఒక ఆరోగ్యకరమైన సమాజం నెలకొల్పే దిశగా పయనించాలని తద్వారా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పార్టీ నగర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యశాల



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యశాల గురువారం లాసన్స్ బే కాలనీ లోని పార్టీ నగర కార్యాలయం లో జరిగింది. నగరాధ్యక్షులు ఎం.నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాల లో రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఎన్నికల ఉప ప్రధానాధికారి, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్ పార్థసారధి పార్టీ సంస్థాగత నిర్మాణం, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల తేదీలు, ఫలితాల ప్రకటన తదితర విషయాలను అందరికి విశదీకరించారు. పార్టీ నిర్ణయం మేరకు సెప్టెంబర్ 11 నుండి 30 వరకు బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీలు ఎన్నిక జరుగుతుందని, అక్టోబర్ 11 వ తేది నుండి 30 వ తేదీ వరకు డివిజన్ అధ్యక్ష, డివిజన్ కమిటీలు ఎన్నిక జరుగుతుందని, నవంబర్ లో జిల్లా అధ్యక్ష, కమిటీలు ఎన్నిక జరుగుతుందని అయన తెలియజేశారు. ముఖ్య అతిధిగా పాల్గున్న బీజేపీ కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కంభంపాటి హరిబాబు బూత్ కమిటీలు ఏర్పాటు లో తీసుకోవ లసిన జాగ్రత్తలు, క్రియాశీలక సభ్యత్వం చేయటం లో చేయ వలసిన కార్యక్రమాలు, శక్తి కేంద్రాల నిర్మాణం తదితర విషయా లను తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పూర్వా ధ్యక్షులు పి.వి.చలపతిరావు, బీజేపీ మాజీ శాసనసభాపక్ష నేత పి.విష్ణు కుమార్‌రాజు, నగర ఎన్నికల అధికారి నిమ్మక జయరాజు, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశి విశ్వనాధ్ రాజు, నగర సహ ఎన్నికల అధికారి పి.వీ.నారాయణ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఎం పరశురామరాజు, ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్,, సురేంద్ర మోహన్, నగర ప్రధాన కార్యదర్సులు ఏ కేశవకాంత్, జె.దామోదర్ యాదవ్, నగర పదాధికార్లు, డివిజన్ అధ్యక్షులు, రిట ర్నింగ్ ఆఫీసర్లు, సహ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

# 'ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం'



పెద్దాపురం : రాష్ట్ర ప్రజల అభివృద్ధి, ఆరోగ్యం సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయ.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు జగన్మాహన్‌రెడ్డి ధ్యేయమని పెద్దాపురం వైయ.ఎస్.ఆర్.సి.పి కో-ఆర్డినేటర్, ఇన్‌చార్జి అయిన దవులూరి దొరబాబు అన్నారు. గురువారం ఉదయం పెద్దాపురంలో గల వైయ.ఎస్.ఆర్.సి.పి ప్రముఖ నాయకుడు, మండలపేట స్వీట్ స్టాల్ అధినేత, మాజీ మహారాణి సత్రం ఛైర్మన్ అయిన శ్రీ కనకాల సుబ్రహణ్యం స్వగృహంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో దొరబాబు తెలిపారు. తమ నాయకుడు మొదటి సారిగా తనకు ఒక అవకాశం ఇచ్చారని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అన్యాయం జరగకుండా, అన్ని సేవలు అందుబాటులో ఉండి, అండగా ఉండడమో నా కర్తవ్యమని అన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జగనన్న పథకాలు, ప్రజలందరికి, అందే విధంగా కృషి చేసి, పెద్దాపురం, సామర్ల కోట మున్సిపాలిటిలో వైయ.ఎస్.ఆర్.సి.పి ఘన విఝయం సాధించి, జగనన్న జండా ఎగరవెయ్యాలన్న ధ్యేయమని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన, అకృత్యాలు, అక్రమాలకు తగిన గుణపాఠం చెప్పి, 151 మంది శాసన సభ్యలను, వై.యస్.ఆర్.సి.పిని గెలిపించారని, అందుకే ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇసుక సరఫరా నిలిపి వేతపై దొరబాబు మాట్లాడుతూ, గతంలో ఇసుక, సరఫరాలో జరిగిన, అవినీతికి అస్కారం లేకుండా, శాస్వత ప్రాతిపదికన, ప్రజలకు ఇసుక అందించాలన్న ఉద్దేశ్యంతో సరఫరా కొంత సమయం అపడం జరిగినది. అయితే ప్రకృత్తి ప్రకోపం వల్లన వరదల వలన మరి కొంత కాలం, ఇసుక సరఫరాకు అంతరాయం కలిగిందని, అంతేకాని ప్రజలకు ఇబ్బంది పెట్టాలన్నది మా ఉద్దేశ్యం కాదని దొరబాబు వివరించారు. గత ప్రభత్వం కేటాయించిన అందరికి ఇండ్లు పథకంలో భాగంగా, ఆ ఇండ్లు పొందిన కొంత మంది లబ్దిదారులు, వాటిని ఇతరులకు అమ్మడం, అద్దెకు ఇవ్వడం, మరల మరో పథకంలో మరో ఇల్లుకి ధరఖాస్తు చేయడంపై అడిగిన ప్రశ్నకు దొరబాబు స్పందిస్తూ, పలు మాతాలకు, పార్టీకు అతీతంగా పేద ప్రజలందరికి, ఇల్లు లేని వారందరికి, ఇల్లు ఇవ్వడమే మా ధ్యేయమని, అయితే ఇల్లు కేటాయింపు పథకంలో అక్రమాలకు తావు లేకుండా చూస్తానని దొరబాబు తెలిపారు. త్వరలో వైయ.ఎస్.ఆర్.సి.పి క్యాంటిను ద్వారా అందరికి భోజన సదుపాయం ఏర్పాటు చేయబడునని దొరబాబు విలేఖరులకు తెలిపారు. ఈ సమావేశంలో కనకాల సుబ్రమణ్యం, కొత్త వీరన్న, దవులూరి సుబ్బారావు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం



నర్సీపట్నం : విద్యార్థి సంఘాల జెఎసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చిన నేపధ్యంలో గురువారం నర్సీ పట్నంలో స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల విద్యార్థులతో బాలికల పాఠశాల వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రమణ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి చేయి చూపడం మాని బిఇడి కళాశాల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాల పక్కా భవనాలు నిర్మించడం, తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి కె.దొర మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కరించ డంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మధ్యాహ్న భోజనం ఇంటర్ కళాశాలలో కొనసాగించాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, డిగ్రీ, ఇంటర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ఆనంద్, గీతాకృష్ణ, పి.రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యానాంలో ఫిట్ ఇండియా ర్యాలీ




యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజక వర్గంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆర్ట్సు కళాశాల విద్యార్థులు పిట్ ఇండియా ర్యాలినీ ఘనంగా నిర్వహించారు. స్థానిక కళాశాల వద్ద ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి ఈ ర్యాలీని ప్రారంభించగా యానం పురవీధులలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. చింత వారి వీధి మీదుగా పరిపాలన అధికారి కార్యాలయానికి చేరుకుంది అనంతరం పరిపాలనా అధికారి శివరాజ్ మీనా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువు క్రీడలు వ్యాయామం క్రమం తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు రాజ్ కుమార్ కర్ణ, సుధాకర్, మనోహరన్, తాతపూడి ముత్యాలరావు, కమిడి ప్రభాకర్ రావు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సీతారాంకు రోటరీక్లబ్ ఆత్మీయ సత్కారం




విశాఖపట్నం : ఇటు విశాఖజిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కులు రక్షణ సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తూ రాష్ట్రంలోని యావత్ బాలల అభిమానాలను సంపాదించుకుంటున్న ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతారాంకు విశాఖపట్నం రోటరీ క్లబ్ కార్యవర్గం శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేస్తూ ఆత్మీయ సత్కారం చేశారు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో జరిగిన విశాఖపట్నం రోటరీ క్లబ్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు టి.వి.తిమ్మయ్య గాంధీ, కార్యదర్శి వి.ఆర్.కె. ప్రసాద్, కోశాధికారి పి.వి.రఘుపతి, పాస్ట్ ప్రెసిడెంట్ సి.కృష్ణకుమార్, కార్యవర్గ సభ్యులు చేతులు మీదుగా డాక్టర్ గొండు శీతారాంను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు తిమ్మయ్యగాంధీ, విఆర్‌కె. ప్రసాద్‌లు మాట్లాడుతూ నిత్యం రాష్ట్రంలోని ఎన్నో బాలల హక్కుల రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ చక్కని ఫలితాలను బాలల సమాజానికి అందిస్తు న్నందన తాము క్లబ్ నుండి ఆత్మీయ సత్కారం చేస్తుండడం, ఆయన సేవల్లో చంద్రునికో నూలుపోగులాంటిదన్నారు. సత్కార గ్రహీత డా.గొండు శీతారాం మాట్లాడుతూ విశాఖపట్నం రోటరీ క్లబ్ తనను ఘన సత్కారం చేస్తుండడం తన తోటి ఫోరం సభ్యుల కృషి, నిరంతర శ్రమ ప్రధాన కారణమన్నారు. ఈ సన్మానంతో మరిన్ని బాలల సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చినట్లు తెలిపారు.

# శారీరక ఆరోగ్యం అత్యావశ్యం

## రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన క్రిష్టదాస్



శ్రీకాకుళం: జిల్లాలోని ప్రతీ ఒక్కరికి శారీరక ధారుడ్యం, ఆరోగ్యం అత్యావశ్యకమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పేర్కొన్నారు. గురువారం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో ఫిట్ ఇండియా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని అన్నారు. ఆరోగ్యం ఉంటే దేనినైనా సాధించగలమని, అటువంటి ఆరోగ్యం క్రీడలు, వ్యాయామం వలనే సాధ్యమని స్పష్టం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి రోజూ కనీసం గంట సేపు అయినా వ్యాయామం చేస్తారని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేసారు. అంతర్జాతీయ క్రీడాకారిణిగా పేరుతెచ్చుకున్న పి.వి.సింధు క్రీడల్లో కష్టపడినందున ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా నిలిచిందని అన్నారు. శ్రీకాకుళం జిల్లా క్రీడాకారిణి కరణం మల్లీశ్వరీ జాతీయ క్రీడాకారిణిగా పేరుతెచ్చుకుందని, కోడిరామ్మూర్తి ప్రపంచ ప్రఖ్యాతిగాంచారని, వీటన్నింటికీ వారి రంగాల్లో కష్టపడి పనిచేయడం వలనే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు. హాకీ మాంత్రికుడిగా పేరుతెచ్చుకున్న మేజర్ ధ్యాన్ చంద్ పేరిట ఢిల్లీలో స్టేడియం ఉందని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో బంగారు పతకం సాధించిన వారికి రూ.5 లక్షలు, రజిత పతకాలని రూ.4 లక్షలు, కాంస్య పతకానికి రూ.3 లక్షలు ప్రకటించిందని మంత్రి చెప్పారు. అలాగే జూనియర్ , సబ్ జూనియర్ స్థాయిలో బంగారు పతకానికి రూ.1.25 లక్షలు, రజిత పతకానికి రూ.75 వేలు, కాంస్య పతకానికి రూ.50 వేలు ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి తెలిపారు. అనంతరం ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు దుశ్శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. బాల్ బ్యాడ్మింటన్ లో వాకముల్లు ప్రశాంతికి రూ.2,500/- నగదు ప్రోత్సహకాన్ని మంత్రి అందించారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతి సందర్భంగా ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించిందని, అయిదు సంవత్సారాలు నిర్వహించే ఈ కార్యక్రమం ఒక్కో ఏడాది ఒక్కో థీమ్ తో ముందుకు వెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భారత్ కు ఒలింపిక్ లో హాకీ క్రీడలో బంగారు పతకాన్ని సాధించిన వ్యక్తి మేజర్ ధ్యాన్ చంద్ అని అన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రతీ నెల వాకింగ్, స్విమ్మింగ్, ట్రెక్కింగ్, సైక్లింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి యం.వి.రమణ, నగరపాలక సంస్థ కమీషనర్ యం.గీత, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి పి.సుందరరావు, సెట్‌శ్రీ ముఖ్యకార్యనిర్వహణ అధికారి వి.వి.ఆర్.ఎస్.మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, తహశీల్దార్ ఐ.టి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న అమ్మఒడి పథకంలో
# వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



విశాఖపట్నం : జగనన్న అమ్మఒడి పథకంలో భాగంగా వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో విశాఖ మున్సి పల్ కార్పొరేషన్ దగ్గర ఉన్న జి.వి.యం.సి యల్ టి స్మార్ట్ స్కూల్ లో పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్. ఆర్.సి.పి విశాఖ తూర్పు నియోజక వర్గం సమన్వయ కర్త శ్రీమతి అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగ నన్న అమ్మఒడి పథకం రాష్టంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా ప్రజా సంకల్పయాత్ర ద్వారా తెలుసుకొని దేశంలోనే ఏ రాష్టంలో లేని విధంగా ప్రప్రథమంగా బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు వారు తెలిపారు. ఈ పథకం ద్వారా బాలకార్మిక వ్యవస్థను రూపుమాపి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ లోని అక్షరాస్యతను మొదటి స్థానంలో నడుపుటకు ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారి స్ఫూర్తితో విశాఖ నగరంలో ఉన్నటువంటి అన్ని పాఠశాలలో జగనన్న అమ్మఒడి నోట్ పుస్తకాలను పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వై.యస్. ఆర్.యస్.యు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు, ఏ.యూ.అధ్యక్షులు బి.మోహన్, రాష్ట్ర కార్యదర్శులు కె.ధీరజ్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు క్రాంతికిరణ్, సాయికృష్ణ, విజయ్ కృష్ణ, సంజయ్, ప్రసాద్, వెంకటేష్, జి.వి.యం.సి యల్ టి స్మార్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ప్రధానమంత్రి కౌసల్య కేంద్ర' యానాం
## డేటాప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా




యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన 'ప్రధానమంత్రి కౌసల్య కేంద్ర' యానాం డేటాప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి 'శివరాజ్‌మీనన్' డేటాప్రో కంపెనీ ప్లేస్‌మెంట్ మేనేజర్ శ్రీకాంత్ విచ్చేశారు. శివరాజ్‌మీనన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్కిల్ ఇండియా సేవలను సద్విని యోగం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరు కోవాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి ఈ కోర్సు ఎంతవరకు ఉపయోగ పడుతుందో అడిగి తెలుసుకున్నారు. యానాం డేటాప్రో బ్రాంచ్ మేనేజర్ 'మూరేళ్ళ సూర్యనారాయణ' మాట్లా డుతూ 375మంది విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ ఇచ్చిన అనం తరం 'జాబ్‌మేళా' నిర్వహించి, ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందని చెప్పారు.

ఈ జాబ్‌మేళాకు 10కి పైగా ప్రముఖ కంపెనీలు వచ్చి విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ 'జానీ' యానాం డేటాప్రో బ్రాంచ్ మేనేజర్ మూరేళ్ళ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న దేవాదాయశాఖ
## అడిషినల్ కమిషనర్ కె.రామచంద్ర మోహన్



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనారసింహ స్వామివారిని దేవాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ మాజీ సింహాచలం దేవస్థానం ఈ ఓ కె. రామచంద్ర మోహన్ గురువారం నాడు దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ అధికారులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహాయ కార్యనిర్వాహణాధికారి పులి రాంబాబు దుస్సాలువతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

## ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో
# రోటా వైరస్ వ్యాక్సిన్ ప్రారంభం



యానాం : రోటా వైరస్ వ్యాక్సిన్ ప్రారం భించిన ముఖ్యమంత్రి కేంద్రపాలిత ప్రాంత మైన పుదుచ్చేరి వ్యాప్తంగా రోటా వైరస్ వ్యాక్సిన్ ని ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.

పుదుచ్చేరి ప్రభుత్వాస్పత్రిలో ముఖ్యమంత్రి వి.నారాయణ స్వామి, ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావులు రోటా వైరస్ వ్యాక్సిన్ ప్రారంభించారు అదే విధంగా యానం నియోజక వర్గంలో ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పరిపాలనాధికారి శివ రాజ్ మీనా ఎస్పి రచన సింగ్ చిన్న పిల్లల వైద్య సిబ్బంది ప్రారంభించారు ఈ సందర్భంగా పలు వురికి చిన్న పిల్లలకు ఈ వ్యాక్సిన్ అందించారు.

ఈ కార్యక్రమంలో శశి కళ, ఇన్‌ఛార్జ్ లకేరా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలు అడ్డంపెట్టుకుని ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

**- చిన్న, పెద్ద బేధం లేకుండా ప్రతి మండపానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి - గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి**

**- తల్లిదండ్రులు తమ పిల్లలు తప్పుతోవ పట్టకుండా పర్యవేక్షించండి - చోడవరం గణపతి ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశంలో చోడవరం సి.ఐ,- కె.ఈశ్వరరావు**



సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం సి.ఐ, కె.ఈశ్వరరావు, పక్కన ఎస్ఐలు లక్ష్మీనారాయణ, టి.దివ్య.

చోడవరం : వచ్చే నెల 2 నుంచి జరగబోయే వినాయక ఉత్సవాలను అడ్డం పెట్టుకుని ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించినా, ఘర్షనలకు పాల్పడిన చట్టంపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చోడవరం పోలీస్ సర్కిల్ పరిధిలో నెలకొల్పనున్న చిన్న, పెద్ద అనే బేధం లేకుండా ప్రతి మండపానికి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు ఉండాలని చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.ఈశ్వరరావు తెలిపారు. పట్టణంలోని శ్రీకాంత్ కళ్యాణమండపంలో మండలంలోని ఆయా గ్రామాలలోని గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ, మాట్లాడుతూ ఏడాదిలో మొదటిసారిగా అత్యంత ఉత్సాహంగా జరుపుకునే గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జరుపురకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాల పేరుతో తమ పిల్లలు తప్పుతోవ పట్టకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. ఇటీవల కాలంలో చోడవరంలో చోటు చేసుకున్న సంఘటనలు దృష్ట్యా పోలీస్ నిఘా పెంచడం జరిగిందని, ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు, అశ్లీల నృత్యాలు ప్రదర్శనలు తదితరవాటికి పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ఎస్.ఐ, బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి వినాయక మండపం ఏర్పాటుకు పోలీస్ శాఖకు ధరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని, ధరఖాస్తులో విగ్రహాలు నెలకొల్పే స్థలం, విగ్రం ఎత్తు, నిమజ్జనం తేదీ, కమిటీ మెంబర్ల వివరాలు పొందుపరచాలని, అలాగే విగ్రహం ఏర్పాటు చేసిన మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు, ఛోరీలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఇతరులకు ఇబ్బందికలిగించకుండా, వాహనదారులు, పాదచారులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన, చోటు చేసుకున్న ఉత్సవ కమిటీ బాధ్యత వహించాలన్నారు. పోలీసువారి ఆంక్షలు విధిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్.ఐ, టి.దివ్య, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో మాతృభాష వారోత్సవాలు

భీమునిపట్నం: ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో జరుగుతున్న మాతృభాష వారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం గిడుగు వేంకట రామ మూర్తి జీవిత చరిత్రమీద విద్యార్థులతో డిబేట్ నిర్వహించారు. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు, మరియు భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజు పిల్లలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు అందచేసారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ. మన దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం ఎంతోమంది త్యాగమూర్తులు చేసిన పోరాటం కారణంగా ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా బ్రతుకుచున్నామని, అలాంటి మహనీయులను ఒకసారి స్మరించుకుని వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారతదేశం ఎన్నో ప్రాంతీయ భాషల కలయిక అని, ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క భాష ఉందని కానీ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదని, అందుకే శ్రీ కృష్ణ దేవరాయలు వంటి మహానుభావులు కూడా దేశ భాష యందు తెలుగు లెస్స అని కొనియాడిరని చెప్పారు. మన తెలుగు భాష కవులు ఎంతోమంది ప్రముఖులు ఉన్నారని వారి యొక్క జీవిత చరిత్రలు మనందరం తెలుసుకోవడమే కాకుండా, భావితరాల వారికి తెలియజేయాలసిన అవసరముందని తెలియజేసారు. విద్యార్థులను ఉద్దేశించి మీరందరూ మంచి చదువులు చదివి, మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, వాసుపల్లి వంశీ, పర్యవేక్షకులు ఎం.దివ్యశ్రీ పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

భీమునిపట్నంస్థానిక కిటిన్ పేట లో ఉన్న సన్ స్కూల్ విద్యార్థులు మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదం తో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు గురువారం భీమిలి ఎం ఎల్ ఏ పర్యాటఖశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి క్యాంపు కార్యాలయుం లో అందజేసారు. అదేవిదంగా మంత్రి ఆశయాలకు అనుగుణంగా మట్టి వినాయుకులతో పాటు ఐదువందల వినాయక వ్రత పుస్తకాలు అందజేసారు. ఈ కార్యక్రమం లో సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి. శ్రీనువాసరావు,నియోజకవర్గ ఇన్ చార్జ్ మహేష్ ,వైసిపి సీనియర్ నాయకులు పెదబాబు, మైలపల్లి షణ్ముఖరావు, జీరు వెంకట రెడ్డి, వాసుపల్లి కొండబాబు, సన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చురకల రమణ జన్మదిన వేడుకలు

భీమునిపట్నం: భీమిలి డివిజన్ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చురకల రమణ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చురకల రమణ కి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు సాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు కార్యకర్తలు, నాయకులందరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ టిడిపి స్థాపించిన దగ్గరనుండి నేటివరకు తెలుగుదేశం పార్టీతోనే ఉండి, పార్టీ పటిష్టతకోసం పనిచేశారని, తన రాజకీయ జీవితంలో ఎంతో మందికి మార్గదర్శకులుగా ఉన్నారని, ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటూ నేటికి పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారని గంటా నూకరాజు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, కాసరపు ఎల్లాజి, గిడుతూరి శ్రీనివాసరావు, వాడమొదలు సత్యారావు, పైడిపల్లి నర్సింగరావు, నెక్కిళ్ళ వెంకటరావు , వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడం నా అదృష్టం




భీమునిపట్నం: రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తగరపువలస నటరాజ్ దియేటర్ లక్ష్మి కళ్యాణ్ మండపంలో దివ్యంగుల బహుళ ప్రయోజన శిబిరానికి మంత్రి ముత్తంశేట్టి శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను బ్రతికి ఉన్నంత కాలం ప్రజలకు సేవ చేస్తానని, పేదరికంలో ఉన్న వారిని ఆదుకోవడం దేవుడు ఇచ్చిన వరం అని,. కాబట్టి ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం చేసేలా కష్టపడతామని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి ప్రతిక్షణం కష్టపడుతున్నారు, కాబట్టి అతని కష్టాన్ని ఉద్దేశించి మనలో ప్రతి ఒక్కరూ వారితో పాటు కష్టపడి ప్రజలకు న్యాయం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముత్తంశేట్టి శ్రీనివాస రావు వికలాంగులకు వీల్ చైర్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అదికారులు, వై.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ గోదాంను ప్రారంభించిన అవంతీ



భీమునిపట్నం: స్థానిక మార్కెట్ కమిటీ లో గురువారం రెండు వేళా మెట్రిక్ టన్నుల కెపాసిటి గోదాం ను రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ము త్త ం శె ట్టి . శ్రీ ని వా న రా వు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఇక్కడ వుండే ఈ గిడ్డంగిని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని, మార్కెట్ కమిటీ చైర్మన్ లని డైరెక్టర్ లను త్వరలో నియమిస్తామన్నారు, తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ప్రతీ ఆఫీసులలో ఇంగ్లీష్ తో పాటు తెలుగులో కూడా బోర్డులు పెట్టమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని గ్రామ వాలంటీర్ల నియమించారని ప్రతీ వాలంటీర్ కష్టపడి పనిచేసి ప్రతీ పేదవానికి అన్ని పదకాలు అందేలా చూడాలని కోరారు. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని ఆయన అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేయడంలో వైసీపీ ప్రభుత్వం ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా సంక్షేమ పధకాలను ప్రారంభించి పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. రాజకీయ నాయకులంటే దోచుకునేవారు అని ప్రజల దృష్టిలో ఉన్న ముద్రను చెరిపేయటానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ప్రతీ కార్యకర్త ప్రజల ప్రయోజనాలకోసం పనిచెయాలని కోరారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ కె వి ఈశ్వరరావు,ఎం పి డి ఓ పి వెంకట రమణ,జోనల్ కమీ షనర్ సి హెచ్ గోవిందరావు, సహయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ సుబ్రమణ్యం, మార్కెట్ కమిటీ అదికారి సిబ్బంది మూడు మండ లాల వైసిపి నాయుకులుపాల్గొన్నారు

## భాషా పండితుల నిరసన దీక్ష

### తెలుగుభాషా దినోత్సవం బహిష్కరణ

కాకినాడ : భాషా పండితులకు పదోన్నతి కల్పించ కుండా తీవ్ర జాప్యానికి కారణమైన ప్రభుత్వ నిర్లక్షవైఖరికి నిరసనగా భాషా పండిత వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక తూర్పుగోదావరిజిల్లా శాఖ ఆధ్వర్యంలో భాషా పండితులు వ్యాయామా ఉపాధ్యాయులు తెలుగు భాషా దినోత్సవాన్ని బహిష్కరించి కాకినాడ కలెక్టరేట్ వద్ద గురువారం నిరసన దీక్ష చేపట్టారు.వందలాది మంది భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదర్శనగా కలెక్టరేట్‌కు చేరుకొని నినాదాలు చేసారు.అనంతరం దీక్షా శిబిరం వద్ద ఐక్యవేదిక అధ్యక్షులు బి. సత్యవీరబాబు మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం ప్రకటించిన ప్రభుత్వం భాషా పండితులు లేకుండా రోడెక్కి ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోకుండా భాషోత్సవాలు నిర్వహించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలుపుతుందన్నారు.భాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులన్నీ స్కూల్ అసిస్టెంట్‌లుగా ఉన్నతీకరించించన ప్రభుత్వం జీవో 91విడుదల చేసి 9నెలలు గడచినా నేటికీ పదోన్నతులు కల్పించ కుండా కొన్ని ఉపాధ్యాయ సంఘాలు, శాసనమండలి సభ్యులు అడ్డుకోవడం భాదాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉన్నతీకరణ పదోన్నతులను భాషా పండితులకే కల్పించాలని లేని పక్షంలో సెప్టెంబర్ 9న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ముట్టడి ,సెప్టెంబర్16న డైరెక్టర్ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని ముట్టడి చేసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి .ఇ.ఏసుబాబు,జెఏసీ రాష్ట్ర బాద్యులు బి.సాయిబాబు ,పళ్లంరాజు, ఆర్‌వివి.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో 5వందల మందిభాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు




కాకినాడ : ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం , ఫిట్ ఇండియా వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.కాకినాడ జెఎన్‌టియుకె నుండి జిల్లా క్రీడా మైదానం వరకు విద్యార్థులు చేసిన ర్యాలీని కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి ,కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, నగర మేయర్ సుంకర పావని,జెండాఊపి ప్రారంభించారు.అనంతరం క్రీడా మైదానంలో ద్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలువేసి నివాళులిర్పంచారు.ఫిట్ ఇండియా సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ సందేశాన్ని ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు.ఈసందర్భంగా ఎంపీ వంగాగీతా విశ్వనాథ్ మాట్లాడుతూప్రస్తుతం భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ఫిట్‌నెస్ సమస్యను అధికమించేందుకు కేంద్ర ప్రభుత్వం చక్కటి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కిట్ ఇండియా ఉద్యమం తరహాలో ఫిట్ ఇండియాను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కలెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ పట్టణం ,నగరంలో పార్కులు ,క్రీడా మైదానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేస్తున్నాయని వీటిలో ప్రతి ఒక్కరు వ్యాయామం, యోగా, ధ్యానం చేస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తద్వారా క్విట్ ఇండియా సాధ్యపడుతుందన్నారు.ఈసందర్భగా పలువుఉ క్రీడా కారులను సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ -2,జి. రాజకుమారి, డిఆర్వో సత్తిబాబు,జిల్లా ఎస్పీ నయీంఅస్మీ, మేయర్ సుంకర పావని, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

కాకినాడ : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైయ్యింది.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యసంస్థలు మూతపడ్డాయి.ఈసంర్భంగా విద్యార్థి సంఘనాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలనే కొత్త ప్రభుత్వం అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న ఫీజ్‌రీయంబర్జ్‌మెంట్ స్కాలర్ షిఫ్‌లు వెంటనే విడుదల చేయాలని ఇంటర్ మీడియట్ విద్యార్ధులకు మద్యాహ్న భోజనం కొనసాగించాలని విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం అన్ని ప్రయివేటు పాఠశాలలో ఉచితంగా ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి హస్టల్ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అక్షయపాత్ర సంస్థను రద్దు చేసి ఏజన్సీల ద్వారానే మధ్యాహ్న భోజనం కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్శిటీలు కళాశాలలు పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.

## మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి-గంటా నూకరాజు

భీమునిపట్నం: స్థానిక భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో భీమిలి డివిజన్ లో ఉన్న మత్స్యకారులు టిడిపి భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా.నూకరాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ మత్స్యకారుల వేట నిషేధ సమయంలో ఒక్కొక్క మత్స్యకారునికి గతంలో నాలుగు వేల రూపాయలు ఇచ్చేవారని, వై.ఎస్.ఆర్.సి.పి. అధికారంలోకి వస్తే పదివేలు రూపాయలు ఇస్తామని చెప్పారని కానీ ఇంతవరకు గతంలో ఇచ్చిన డబ్బులు గాని, పెంచిన డబ్బులు గాని ఇవ్వలేదని, నిషేధ సమయం ముగిసి 3 నెలలు అవుతున్నా ఇంతవరకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని ప్రభుత్వం దీనిపై పునరాలోచించి తగిన న్యాయం చేయాలని తెలిపారు. అదేవిధంగా మరబోట్లకు డీజిల్ సబ్సిడీ ప్రస్తుతం ఆరు రూపాయలు ఇస్తున్నారని దానిని వై.సి.పి.అధికారంలోకి వస్తే ఒక లీటర్ కి పన్నెండు రూపాయలు చేస్తామని చెప్పారని ఇప్పుడు తొమ్మిది రూపాయలు చేసి చేయి దులుపుకున్నారని, ప్రకటించిన విధంగా పన్నెండు రూపాయలకు పెంచాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు. ప్రస్తుతం వేట తగ్గడం, రొయ్యలు, చేపలు రేట్లు గణనీయంగా తగ్గిపోవడంతో దొరికిన చేపలకు సరైన గిట్టుబాటు ధర ఉండక పోవడం తదితర కారణాలు వలన యజమానులు చాలా ఇబ్బంది పడుతున్నారని అందువలన డీజిల్ సబ్సిడీ ని పన్నెండు రూపాయలకు పెంచితే మత్స్యకారులు కొంతవరకు ఉపశమనం పొందుతారని, వేట సమయంలో మత్స్యకారులు చనిపోతే జీవిత బీమా 2 లక్షల రూపాయలు నుండి 5 లక్షల వరకు ఇస్తున్నారని, అయితే మత్స్యకారుల యొక్క జీవన స్థితిని దృష్టిలో పెట్టుకొని జీవిత బిమాని 10 లక్షలు చేయాలని, వేట పరికరాలు యొక్క ముడిసరుకులు రేట్లు పెరగడం, వలల యొక్క రేట్లు పెరగడం వలన మత్స్యకారుల యొక్క పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని, ఇక్కడ వేట కూడా పూర్తిగా తగ్గడం వలన బ్రతుకు తెరువుకోసం గుజరాత్ రాష్ట్రం అయిన హిరావాలికి వలసలు వెలుతున్నారని, మత్స్య శాఖ నుండి జారీ చేసిన మత్స్యకారుల గుర్తింపు కార్డులను అందరికి జారీ చేయాలని, దీని ద్వారా సముద్రం మీద వేటకు వెళ్ళేటప్పుడు కోస్ట్ గార్డు నుండి ఎటువంటి సమస్యలు ఉండవని అన్నారు. ఈ. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, మత్స్య కారుల నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజి, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, పైడిపల్లి నర్సింగరావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, ఊళ్ళ దుర్గారావు, కొక్కిరి నూకరాజు, కాసరపు దానయ్య, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుబాష దినోత్సవం

భీమునిపట్నం: స్థానిక మునిసిపల్ హై స్కూల్‌లో గురువారం తెలుగుబాష దినోత్సవం కార్యక్రమానికి ఎం.ఇ.ఓ. కె అమృత బాలమణి , ఎ.ఎం.ఓ ఝాన్సీ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. దీనిలో కస్తూరి బాయి పాటసాల, గవర్నమెంట్ పాటశాల ,విద్యార్థులు నృత్యాలతో అందని అలహద పరిచారు.

ఎం.ఇ.ఓ. కె. అమృత బాల మణి మాట్లాడుతూ తెలుగు బాష ప్రాదాన్యతను గురించి వివరిస్తూ, గిడుగు రాంమూర్తి జీవిత చరిత్రను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ హై స్కూల్ హెచ్ ఎం సింహాచలం, సుజాతా కుమారి, రామకృష్ణ, అల్లాడ. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సెంటేనియల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాటిన మొక్కలు

భీమునిపట్నం: భీమిలి సెంటేనియల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిట్టివలస రామాలయం నుంచి గుడివాడ వరకూ రోడ్డు కు ఇరువైపులా ప్లాంటేషన్ మొక్కలను గురువారం నాటారు.

ఈ కార్యక్రమంలో రెండు వందల వరకూ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చాగంటి సుబ్బారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో చెట్లు లేక కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిందని, అందువల్ల ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి కదిరి. జగన్నాధం, కోశాధికారి పార్వతీశం,ఎస్.ఉదయ్ కుమార్, , ,లయన్ బాలసుబ్రహ్మణ్యం, లయన్ ఎల్.గణపతి, లయన్ ఎస్ వాయునందనరావు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బండారు



పరవాడ:మండల కేంద్రమైన పరవాడలో మరిడిమంబ పండుగ గురువారము అంగరంఝ వైభవంగా జరిగింది. పెందుర్తి మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ,మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు,మాజీ ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, మాజీ అనకాపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కన్నూరువెంకటరమణ, చుక్కసన్యాశిరావు,పైలరామచంద్రరావు, రెడ్డిశ్రీనువాసురావు,పైలచినఅక్కునాయుడు తథితర్లు అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసారు. వేకువజామునుండి అమ్మవారి అలయం భక్తులుతో కలకళఅడింది. అనంతరము మద్యహ్నం ఏర్పాటు చేయబడిన అన్నసమారాదనకు భక్తులు వద్దనుండి విశేషస్పందన లభించింది. సాయంత్రము అమ్మవారిని గ్రామపూర వీదిల్లో పలుసంస్కృతి కార్య క్రమాలుతో ఊరేగింపు అతివైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో చుక్కవెంకటరావు ,యూత్ సభ్యులు తథితర్లు పోల్గొన్నారు.

## 60 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ



సబ్బవరం: మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో ఈ నెల 25వ తేదీన వైసిపి నేత బొకం శ్రావణ్‌కుమార్ జన్మదినం సందర్బంగా రఘు పోలిక్లినిక్, రాఘవేంద్ర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించగా 19 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసారు.అలాగే 60 మందికి కళ్లజోళ్లు రాసారు. దీనిలో భాగంగా గురువారం తవ్వవానిపాలెం గ్రామంలో వైసిపి నేత బొకం శ్రావణ్‌కుమార్, 60 మందికి కళ్లజోళ్లు వారి చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొకం అప్పలనాయుడు, వినాయక బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అధినేత గొంప ముత్యాలనాయుడు, బొకం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక కొరత విధానంపై ధర్నా

### మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు

సబ్బవరం: రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సరఫరా నిలిపి వేసిన విధానంపై ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెందుర్తి మండలం చినముసిడివాడ జంక్షన్‌లో నేడు శుక్రవారం ఉదయం 8 గంటలకు తెదేపా నాయకులు భవణ నిర్మాణ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు విలేకర్లకు గురువారం తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొంటారని కావున పెందుర్తి నియోజకవర్గ టిడిపి నేతలు, కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## వినాయక చవితి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### నాతవరం ఎస్సై సత్యనారాయణ

నాతవరం: వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిబంధనలు తప్పని సరిగా పాటించాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. గురువారం నాతవరం పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండలం ఏర్పాటుకు సంబంధిత కమిటీ ఆర్గనైజర్ తప్పనిసరిగా పోలీసు వారి దగ్గర ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. సంబంధిత కమిటీ ఆర్గనైజర్ మైక్ పర్మిషన్ కోసం మీ సేవలో ఆప్లై చేసి చలానా తీసుకోవాలన్నారు. సంబంధిత కమిటీ ఆర్గనైజర్ పోలీసు స్టేషన్‌లో లెటర్‌ను ఆప్లై చేసి ఐపిఎంఎస్(ఐడల్ ప్రోసెసస్ మోనటరింగ్ సిస్టం) ఆప్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను జనరేట్ చేసుకోవాలని చెప్పారు. మండపానికి సంబంధించిన విద్యుత్ సంబంధించి ఎఇ ఎలక్ట్రికల్ వారి వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. విగ్రహాలు నెలకొల్పే స్థలం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, నిమజ్జనం జరిపే ప్రదేశం, నిమజ్జనం కు తీసుకువెళ్లే రూట్ ముందుగానే తెలియజేయాలన్నారు. అనుమతి పొందిన తర్వాత విగ్రహం నెలకొల్పే స్థలంలో ఖచ్చితంగా భద్రత చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనదారులకు, పాదచారులకు అంతరాయం కలిగించ కుండా మండ పాలు నిర్మించు కోవాలన్నారు. మండ పాల వద్ద, నిమజ్జనం సమయంలో ఎటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహి ంచిన సంబంధిత కమిటీ నిర్వాహకులే బాధ్యతలు అవుతారని అన్నారు. గ్రామ సచివాలయ పరీక్షలు ఉన్నందున పెద్ద శబ్దాలతో డిజె సౌండ్స్ పెట్టరాదన్నారు. పండుగ సందర్భంగా, నిమజ్జనం రోజు మహిళలను గానీ, హిజ్రాలతో గానీ డ్యాన్స్‌లు నిర్వహి ంచినట్లు అయితే కమిటీ వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించి నీటిలో దిగి ప్రాణాలు కోల్పోవద్దన్నారు. మండపాల వద్ద గానీ, నిమజ్జనం సమయంలో గానీ ఎటువంటి అల్లర్లు గానీ, కొట్లాటలు గాని జరిగితే సంబంధిత కమిటీ ఆర్గనైజర్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వినాయక చవితి పండుగని ప్రశాంతంగా జరుపుకొని పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, వినాయక చవితి నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉన్మాదికి శిక్షపడేలా చూస్తాం

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



విశాఖపట్నం : అనకాపల్లిలో దాడికి గురైన యువతి యశోద భార్గవికి రాష్ట్ర ప్రభుత్వం అండదండగా ఉంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు. గురువారం స్థానిక కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్న భార్గవిని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరిగిన ఘటనపై నిన్న రాత్రి పోలీస్ ఎస్‌పితో, కెజిహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి ఆ అమ్మాయికి భద్రత, మెరుగైన వైద్య చికిత్స అందించడంపై తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

భార్గవికి ప్రాణాపాయ స్థితిలేదని, కానీ షాక్ నుంచి కోలుకోవడానికి కొంత సపు పడుతుందని వైద్యులు తెలిపారని ఆమె చెప్పారు. ఉన్మాదంతో వ్యవహరించిన నిందితుడికి సత్వర విచారణ జరిగి శిక్ష పడేలా రాష్ట్ర హోం మంత్రి దృష్టికి తీసుకు వెళతానని ఆమె తెలిపారు. దాడి జరుగుతున్నప్పుడు ఆపడానికి ప్రయత్నించి అమ్మాయిని కాపాడిన ప్రజలను అభినందించారు. పోలీసులు వచ్చి కాపాడలేని పరిస్థితులలో, క్షణికకాలంలో జరిగే సంఘటనలలో ప్రజలు సరిగ్గా స్పందించారని ఆమె అన్నారు. మహిళలపై దాడులు అరికట్టడంలో కుటుంబం, ప్రజలు, పోలీసులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ప్రతి విద్యా సంస్థలో విద్యార్థినీ, విద్యార్థులకు పరిణితితో వ్యవహరించడం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రములో అనకాపల్లి యంపీ డా. సత్యవతి, విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, మహిళా కమిషన్ సభ్యురాలు మణికుమారి, డైరెక్టర్ సూయజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖేల్‌రత్న అందుకున్న దీపా మాలిక్



దిల్లీ: రాష్ట్రపతి భవన్‌లో క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పారాలింపిక్స్ రజత పతక విజేత దీపా మాలిక్ రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న అందుకున్న తొలి మహిళా పారాఅథ్లెట్‌గా ఘనత సాధించింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమెకు పురస్కారం అందజేశారు. ఖేల్‌రత్నకు ఎంపికైన రెజ్లర్ బజరంగ్ పునియా ప్రపంచ ఛాంపియన్‌షిప్ కోసం రష్యాలో శిక్షణ పొందుతుండటంతో వేడుకకు గైర్హాజరయ్యాడు. అర్జునకు ఎంపికైన క్రికెటర్ రవీంద్ర జడేజా వెస్టిండీస్ పర్యటన వల్ల రాలేకపోయాడు. రియో పారాలింపిక్స్‌లో దీపా మాలిక్ షాట్‌పుట్ విభాగంలో వెండి పతకం గెలిచింది. పారాలింపిక్స్‌లోనే రెండు స్వర్ణాలు గెలిచిన దేవేంద్ర ఝఝారియా 2017లో అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యాడు. దివ్యాంగ క్రీడాకారులకు ఈ పురస్కారం ఎంతో ప్రేరణనిస్తుందని అనుకుంటున్నా అని దీపా అన్నారు. బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం అందుకున్న షట్లర్ సాయి ప్రణీత్, మహిళా క్రికెటర్ పూనమ్ యాదవ్, ఆసియా క్రీడల్లో హెప్టాథ్లాన్ విజేత స్వప్న బర్మన్, ఫుట్‌బాలర్ గురుప్రీత్ సింగ్ సంధు, ప్రపంచ బాక్సింగ్‌లో రెండు రజతాలు అందుకున్న సోనియా లేథర్, ఆసియా క్రీడల్లో ఇక్వెస్ట్రియన్ విజేత ఫవాద్ మీర్జా, మోటార్ స్పోర్ట్స్ ఆటగాడు గౌరవ్ గిల్, కబడ్డీ సారథి అజయ్ ఠాకూర్ సహా మరికొందరికి రాష్ట్రపతి అర్జున పురస్కారాలు అంద జేశారు.

కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజు, మానవ వనరుల మంత్రి రమేశ్ పోఖ్రియాల్, క్రీడా కార్యదర్శి రాధేశ్యామ్ ఝులానియా, శాయ్ డైరెక్టర్ జనరల్ సందీప్ ప్రధాన్, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు నరిందర్ బాత్రా, సెక్రటరీ జనరల్ రాజీవ్ మెహత్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణహితంగా సాగుదాం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : మట్టి గణపతిని పూజిస్తూ, పర్యావరణ హితంగా సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలను ఆయన ఉద్యోగులకు పంపిణీ చేశారు. వర్సిటీ ఉద్యోగులు మట్టి గణపతులను పూజిస్తూ ప్రతీ సంవత్సరం పర్యావరణ పరిరక్షకులుగా నిలుస్తున్నారన్నారు.

కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, స్వాతి ప్రమోటర్స్ అధినేత క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు.

# పీటీ ఉషకు.. సానియాకు తేడా తెలియదా?




విశాఖ సిటీ : జాతీయ క్రీడాదినోత్సవ ఏర్పాట్లలో విశాఖ అధికారుల తీరు విమర్శలకు దారి తీసింది. విశాఖ బీచ్ రోడ్డులో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన బ్యానర్లలో తప్పిదాలు నవ్వుల పాల్జేశాయి. టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ఫొటో ముద్రించిన బ్యానర్‌పై మాజీ అథ్లెట్ పీటీ ఉష పేరు రాశారు. క్రీడా దినోత్సవం సందర్భంగా బీచ్‌రోడ్డులో మంత్రి అవంతి శ్రీనివాస్ క్రీడా ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు ఈ ఫ్లెక్సీ చూసి విస్తుపోయారు. కనీసం నేటితరం క్రీడాకారుల పేర్లు కూడా తెలియదా? అంటూ బహిరంగంగానే చర్చించుకున్నారు.

## ఫ్లైఓవర్ పనులు

# నిర్దేశిత గడువులోగా పూర్తికావాలి

### ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి .. విఎంఆర్డీఏ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రాజు



ఎన్ఏడి: ఎన్ఏడి వద్ద చేపడుతున్న పై వంతెన పనులను వేగంగా జరిగేలా చూడాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని విఎంఆర్డీఏ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రాజు ఆదేశించారు. గురువారం విఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి ఫ్లై ఓవర్ పనులను తనిఖీ చేశారు. మర్రిపాలెం, ఎయిర్‌పోర్టు, ఆర్ అండ్ బి, గోపాలపట్నం వైపు నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాంకేతిక సమస్యలను అధిగమించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదార్లను ఆదేశించారు. ఇంజినీర్లు కూడా ప్రతి రోజు హాజరై పనుల తీరును పరిశీలించి అనుకున్న గడువు లోగా పూర్తి చేసేలా సమన్వయం తో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా ఈ వంతెన పనులపై ఆరా తీస్తున్నారని, పార్లమెంట్ సభ్యులు విజయ సాయి రెడ్డి వంతెన పురోగతి పై నివేదిక నివ్వాలని కోరారని అన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ వంతెన వారి అవసరాలను తీర్చేలా , వారికి నమ్మకం కలిగేలా సత్వరమే పూర్తి చేయగలమనే విశ్వాసం ఉందని, మా నమ్మకాన్ని నిలబెట్టాలని అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. ఇంతవరకు 38 శాతం పనులు పూర్తయ్యాయని, చిన్న చిన్న అవాంతరాలు ఉంటే జీవీఎంసీ కమిషనర్, పోలీసు శాఖలతో మాట్లాడతామని, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు వివరించాలని అన్నారు. రైల్వే నుండి అదనపు ఆర్.ఓ.బి అనుమతులు, ట్రాఫిక్ డైవెర్షన్, సోయిల్ ఇన్వెస్టిగేషన్ , మర్రిపాలెం, గోపాలపట్నం సర్వీస్ రోడ్ వలన కొంత ఆలస్యం జరుగుతోందని గుత్తేదార్లు తెలిపారు. వీటిని అధిగమించి ఏప్రిల్ 2020 నాటికి వంతెన పనులు పూర్తి చేస్తామని ఏజెన్సీ హామీ ఇచ్చారు.

మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వర రావు గుత్తేదార్లతో మాట్లాడుతూ చేపట్టవలసిన పనుల చార్ట్ ను తయారు చేసుకుని ఏ రోజు ఎంతవరకు జరగాలి, ఎంతవరకు జరిగాయి అనే విషయాన్ని ప్రతి రోజు సైట్‌లో సమీక్షించుకుని, వారానికోసారి తనకు వివరించాలని అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎక్కువగా పనులు జరిగేలా చూడాలని, తను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. ఇంజినీర్లు ప్రతి రోజు సైట్ ఇన్స్పెక్షన్ చేయాలని , ఏదైనా సమస్య ఉంటే తన దృష్టి కి తేవాలని, ప్రతి పనికి టైమ్ బౌండ్ పెట్టుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మళ్ళా విజయ ప్రసాద్, వి ఎం ఆర్ డి ఏస్. ఈ రామ్మోహన్ రావు, ఈఈ సతీశ్ చంద్ర, , పోలీసు అధికారులు, వార్డ్ సభ్యులు హాజరైనారు.

# విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించండి

### తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖ సిటీ: రాజధాని అమరావతిపై మంత్రుల గందరగోళ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రజల్లో అయోమయం నెలకొందని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. దీనిపై సీఎం జగన్ మౌనం వీడి స్పష్టత ఇవ్వాలని కోరారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో గంటా మాట్లాడారు. విశాఖకు అన్ని అర్హతలు ఉన్నాయని.. ఆర్థిక రాజధానిగా ప్రకటించాలని కోరారు. అమరావతి భూకుంభకోణం జరిగితే అధికారంలో ఉన్నవారు తేల్చాలన్నారు.

రాజధాని కుంభకోణం ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని గంటా స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు రాజకీయ నాయకులకు ఉంటుందన్నారు.

రాజధానిపై అప్పట్లో అసెంబ్లీ సాక్షిగా జగన్ అంగీకారం తెలిపారని.. ఎక్కడపెట్టినా 30 వేల ఎకరాలు ఉండాలని ఆయన సూచించినట్లు గంటా గుర్తు చేశారు. శివరామకృష్ణ కమిటీ నివేదికలోనూ విజయవాడ, గుంటూరువైపే మొగ్గు చూపారన్నారు. అమరావతి వద్ద రూ.9 వేల కోట్లు మౌలిక సదుపాయాలకే ఖర్చయిందని ఆయన చెప్పారు. రాజధాని నిర్మాణం కోసం 30వేల ఎకరాలకు పైగా ఇచ్చిన రైతుల్లో ఎంతో ఆందోళన ఉందని.. దీనిపై ప్రభుత్వం స్పందించి స్పష్టత ఇవ్వాలని గంటా కోరారు.

### ప్రపంచ పాటల పోటీల్లో విజేతగా

# హెడ్ కానిస్టేబుల్ త్రినాధ రావు



కంచరపాలెం : ప్రపంచ స్థాయి పాటల పోటీల్లో కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మారుపల్లి త్రినాథరావు విజేతగా నిలిచారు. ఇటీవల జరిగిన స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో గల' సామ్యూల్ కమ్యూనిటీ ఇన్' సంస్థ ఆన్‌లైన్‌లో జయహో ఇండియా పేరుతో పాటల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలకు ఆన్‌లైన్‌లో పలువురు గాయనీ గాయకులు పోటీ పడ్డారు. ఇందులో భాగంగా ఈనెల 13న బోర్డర్ హిందీ చిత్రంలోని సందేశ ఆతా హై పాటను ' శ్రీనివాస రావు74' ఆన్‌లైన్‌లో ఎకౌంట్ ద్వారా శ్రీనివాసరావు పాడారు. లక్షల మంది ఈ పాటల పోటీల్లో పోటీపడగా శ్రీనివాస రావు విజేతగా ఎంపికైనట్టు ఆన్‌లైన్‌లో కమ్యూనిటీ ఇన్ గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా వారు బాహుమతితో పాటు సర్టిఫికెట్‌ను శ్రీనివాసరావుకు అందజేయనున్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ యువతలో దేశభక్తిని పెంపొందించేలా దేశ సమైక్యతను చాటుతూ పాటలు ఆలపించడం తనకు ఇష్టమని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును పోలీస్ సిబ్బంది అభినందించారు.

# ఘనంగా శ్రావణ లక్ష్మి పూజలు



విశాఖపట్నం : కనకమహాలక్ష్మి దేవస్థానంలో శ్రావణలక్ష్మిపూజలు ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్యదైవం, సౌభాగ్య ప్రదాయిని అయిన విశాఖ నగరంలో గల శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం' సందర్భంగా శ్రీ లక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించబడుతున్నవి. గత 14 సంవత్సరములుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ లక్ష్మి పూజలను నిర్వహించుట జరుగు చున్నది. శుక్రవారం ఉదయం వేదమంత్రముల మధ్య నాదస్వర సుస్వరాలు మధ్య శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభించారు.

284 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు, మరియు పోష్టలు ద్వారా భక్తుల పేరున పూజ నిర్వహించి వారికి కుంకుమ, అమ్మవారి యంత్రం, ప్రసాదములు పంపుట జరిగినది. ఈనాటి పూజ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ కుటుంబ సమేతంగా హాజరైనారు.

స్వయంగా పాల్గొన్న రెండు బ్యాచ్ ల భక్తులకు గత సంవత్సరము మాదిరిగా వెండి విగ్రహం (సుమారు 10 గ్రాముల వెండి) ఎక్స్ చైర్మన్ దాత ద్వారా ఇవ్వగా డ్రా ద్వారా ఒక్కరికి ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి వారి ఆదేశముల మేరకు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి వారి చేతులమీదుగా లక్ష్మీదేవి వెండి ప్రతిమి బహుకరించుట జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ వి. రాంబాబు, పర్యవేక్షకులు రాజు, ఏ. త్రిమూర్తులు ధర్మకర్త బి.ఎస్.ఆర్.వాణి , వేదపండితులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. నేటి ఉదయం ఆఖరు శ్రావణ శుక్రవారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు జరుగును.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com